www.prajadarbar.net

# ప్రజాదర్బార్

31 YEARS

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 101 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | THURSDAY, 24 JULY 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

## బిసి రిజర్వేషన్ బిల్లు

- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు
- వెనకబాటుతనం ప్రాతిపదికన గుర్తింపు
- పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

# ఆమోదించకుండా తాత్సారం



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్, జూలై 23 :** తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన ప్రక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

## నక్షా లేని గ్రామాలకు

# తుదిరూపు



- ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే
- 413 గ్రామాలకు నక్షాలు లేకన్న పట్టించుకోని బిఆర్ఎస్
- సర్వేపై అధికారులతో మంత్రిపొంగులేటి సమీక్ష

**హైదరాబాద్, ప్రజాదర్బార్ జూలై23 :** దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు- కొని మిగిలిన గ్రామాల్లో ...(మిగతా 2లో)


## భారీ వర్షాల నేపథ్యంలో

# ప్రభుత్వం అప్రమత్తం



- వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం
- కూకట్‌పల్లిలో భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్, ప్రజాదర్బార్, జులై 23 :** రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరి చందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వారం కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, మరోసారి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ అప్రమత్తం అయ్యారు. నగరంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా ...(మిగతా 2లో)



# దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

- తెలంగాణ నేతలకు బిజెపి అన్యాయం చేస్తోంది
- ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం
- ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి డిమాండ్

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్, జూలై 23 :** బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ- ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే ...(మిగతా 2లో)

## అన్ని హాస్టళ్లకు క్వాలిటీ ఫైన్ రైస్

**హాస్టళ్లో ఇక స్టీల్ పాత్రల వినియోగం**

- గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలి
- ఓరియంటేషన్ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి



**హైదరాబాద్, ప్రజాదర్బార్, జూలై 23 :** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసి, నాణ్యమైన ,ఫైన్ రకం బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. వసతి గృహాల్లో ఇక నుండి అల్యూమినియం పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రలలో వండాలనీ ఆయన ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చుల అంచనా నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా, రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో పని చేస్తున్న జోనల్ అధికారులు, ప్రిన్సిపల్స్‌తో ఒరియంటేషన్

## పరిశ్రమలు రావాలి...

# ఉపాధి దక్కాలి

- సిఎం రేవంత్ సంకల్పం ఇదే
- సచివాలయంలో ఫిక్కీ, సిఐఐ తదితర సంస్థలతో శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ప్రజాదర్బార్, జూలై 23 :** తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి... ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీ-ఎస్ టీ-ఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం అన్నారు. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం అని వివరించారు. 'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యవహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం ...(మిగతా 2లో)



# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

- ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన
- ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం
- 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం

**హైదరాబాద్, ప్రజాదర్బార్, జూలై 23 :** గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు ...(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయి)

## నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు- చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారి అలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. కాగా, భాగ్యనగరానికి వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసింది. భారీ వర్షం నేపథ్యంలో ఐటీ- ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ కల్పించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు దిశానిర్దేశర చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సహకరించాలని ఐటీ-కంపెనీలను కోరారు పోలీసులు. మరోవైపు.. హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద పో-టె-త్తింది. ఎగువ ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు భారీగా వరద చేరుకుంది. జీడిమెట్ల, కూకట్‌పల్లి, పికెట్ నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద ప్రవాహం ఎక్కువగా ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513. 34 మీటర్లుగా ఉంది. ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువలోకి హుస్సేన్ సాగర్ చేరుకుంది. తూముల ద్వారా నీటిని వదులుతున్నారు అధికారులు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో ఉదయం నుంచి ముసురు వానతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కూకట్‌పల్లిలో ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద రోడ్డు కొట్టుకుపోయి మ్యాన్‌హోల్ బయటకు తేలింది. దీంతో స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వై జంక్షన్ నుంచి కూకట్‌పల్లిలోని భాజపా కార్యాలయం వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఓ అంబులెన్సు ట్రాఫిక్‌లో చిక్కుకుంది. భరత్‌నగర్ వంతెన పైనా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.

## అన్ని హాస్టళ్లకు క్వాలిటీ ఫైన్ రైస్

కార్యక్రమం హైదరాబాద్ వేదికగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ అవగాహన పెంపొందిం చేందుకు 'మిషన్ ప్రకృతి'పై కుదుర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల సమస్యలకు పట్టించుకునే నాధుడు లేడని ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. ఉద్యోగుల సమస్యలను న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రిన్సిపాళ్లకు సర్వీస్ మ్యాటర్ కు సంబంధిత అంశాలను నియమావళి మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు అని అన్నారు.

## పరిశ్రమలు రావాలి ఉపాధి దక్కాలి

కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం' అని పేర్కొన్నారు. 'పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టు-బడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది' అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటు-న్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ-, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రారావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
### ఆర్మూర్ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సంబురాలు







**నిజామాబాద్ జూలై 23 ప్రజా దర్బార్ ప్రతినిధి:** మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని కొనసాగిస్తోందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆర్మూర్ ప్రయాణ ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 5.54కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ. 230 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఒక్క నిజామాబాద్ రీజియన్ పరిధిలోనే కొత్తగా 141 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న, ఆర్మూర్ డిపో మేనేజర్ రవి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా, ప్రయాణికులు పాల్గొన్నారు.

## నిరుపేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తాం



**నిజాంసాగర్ (జుక్కల్) జూలై 23, ప్రజా దర్బార్:** నిరుపేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్ద కొడప్ గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నామన్నారు. అర్హులై రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలందరికీ రేషన్ కార్డు మంజూరు చేస్తామన్నారు. ధనికులు తినే సన్నబియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యంను నిరుపేదలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డులతో పాటు పాత రేషన్ కార్డ్ లో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ రేషన్ కార్డ్ లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పార్టీల కతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు లేని ప్రతిపేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పం చాయతీ కార్య దర్శి బూపల్లి ప్రదీప్, రేషన్ డీలర్ అశోక్ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్ ,నాయకులు డాక్టర్ సంజీవ్, మల్లప్ప పటేల్, మొగులా గౌడ్, గంగా గౌడ్, ఇస్మాయిల్ పటేల్, హన్మండ్లు, సాయిలు, పెంటన్న, యూసుఫ్ పటేల్, హాజీ పటేల్, చాంద్ పాషా, శంకర్, రవి, అశోక్, మొగులయ్య, రాంచందర్, బాల్ రాజ్, గంగారాం, లాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సబ్జెక్టుపై విద్యార్థులు పట్టు సాధించే విధంగా విద్యా బోధన చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) జులై 23 (ప్రజాదర్బార్):** విద్యార్థినీ విద్యార్థులు ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలోనీ కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ప్రతీ సబ్జెక్టుపై పట్టు సాధించే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు బోధన చేయాలని ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు, డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ విధిగా మెయింటైన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోనీ ప్రత్యేక అధికారులు అందరూ వారికి కేటాయించిన అన్ని వసతి గృహాలను విధిగా తనిఖీ చేసి నివేదికల సమర్పించాలని ఆయన ఆదేశించారు.



## సింగరేణి మండలంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం




**వైరా/కారేపల్లి ప్రజాదర్బర్ జులై 23** పాలకులవి పేరు గొప్ప ఊరు దిబ్బలాగా వ్యవహార శైలి ఉన్నదని అందుకే విద్యారంగం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని ఎస్ఎఫ్ఐ నాయకులు చిలుముల భరత్, డివైఎఫ్ఐ నాయకులు ఆదర్ల వినయ్‌లు విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఇచ్చిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందులోభాగంగా బుధవారం సింగరేణి మండల కేంద్రంలో సంపూర్ణంగా బంద్ నిర్వహిం చారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక ,జిల్లా పరిషత్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలో స్వచ్ఛంద బందును పాటించాయి. విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులకు విజ్ఞప్తి చేసి బందులో పాల్గొనే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి కేటాయించవలసిన 10 శాతం కేంద్ర ప్రభుత్వం 30% రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసి ఉండగా పాలకులవి పేరు గొప్ప ఊరు దిబ్బలాగా వ్యవహార శైలి ఉన్నదని, అందుకే విద్యారంగం ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉన్నదని వారు విమర్శించారు. వేల ఉద్యోగాలు ఇచ్చామని రాష్ట్ర ప్రభుత్వం కోట్ల కొలువులు ఇస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఎన్ని చెప్పినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఎంఈఓ డిఈఓ పోస్టులు ఖాళీగా ఉండటం వలన విద్యారంగం, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతూ ఉంటే పాలకులు మిన్నకుంటున్నారని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ బందులో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు కిరణ్, సంపత్, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు ఆదిలాబాద్ కొత్త రైల్వే లైన్ మంజూరు

### ఎంపీ అర్వింద్ కి లేఖ ద్వారా తెలియజేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



**నిజామాబాద్ జూలై 23: ప్రజా దర్బార్ ప్రతినిధి:** నిజామాబాద్ లో రైల్వే సౌకర్యాలు విస్తరణకు సంబంధించి మరో ప్రాజెక్ట్ కి ముందడుగు పడింది. గత రెండేళ్లుగా ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు - ఆదిలాబాద్ మధ్య కొత్త రైల్వే లైన్ వేయాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని పలుమార్లు కోరిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్టు మంజూరు అయ్యిందని రైల్వే మంత్రి, ఎంపీ అర్వింద్ కి లేఖ రాసారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారు చేస్తున్నారని, డీపీఆర్ పూర్తయిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని మంత్రి లేఖలో పేర్కొన్నారు. కాగా తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, ఉత్తర తెలంగాణలో ముఖ్యమైన నూతన రైల్వే లైన్ మంజూరు చేసినందుకు ఎంపీ అర్వింద్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

## రైల్వే బ్రిడ్జి కింద బురద- ప్రయాణం సాగేది ఎట్లా



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జులై23(ప్రజాదర్బార్)** వికారాబాద్ జిల్లా గోదాంగూడ రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షానికి బురద వచ్చి చేరింది. గత మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా వానలు జోరందుకున్నాయి. రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి సర్పంపల్లి, ద్యాచారం, అంతారం, మొమిన్ కలన్, గొట్టిముక్కల ఆయా గ్రామాల ప్రజలు వికారాబాద్ రావాలంటే అదే మార్గం గుండా రావాల్సి ఉంది. గతంలోనూ బ్రిడ్జి కింద గుంతల మాయం కావడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగేది. వర్షం వరద తో బురద చేరడంతో వాహన దారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని రోజులుగా వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్న రైల్వే శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. అన్ని కాలాలు ఆ బ్రిడ్జి కింద నీరు ఉంటుందని దింతో వాహనాలు పాడై పోతున్నాయని వాహనదారులు అంటున్నారు. ఎన్ని సార్లు రైల్వే శాఖ అధికారులకు తెలిపిన ప్రయోజనం లేదని, విన్నతులు సమర్పించిన ఫలితం ఉండటం లేదని అంటున్నారు. ఈ రైల్వే బ్రిడ్జి సమస్యను పరిష్కరించి వాహనదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలి




**నిర్మల్, జులై 23(ప్రజాదర్బార్, ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నిర్మల్ జిల్లా కన్వీనర్ దినేష్ డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సకాలంలో ఉపకార వేతనాలు రాక పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఉపకార వేతనాలను చెల్లించాలని కోరారు. లేకుంటే రానున్న రోజుల్లో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే, మంత్రుల కాన్వాయిని సైతం అడ్డుకునేందుకు వెనుకాడబోమ్మన్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, రోషన్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ



**నిజాంసాగర్ (జుక్కల్) జూలై 23, ప్రజా దర్బార్:** రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయిల్వార్ సౌజన్య రమేష్ అన్నారు. బుధవారం జుక్కల్ మండలంలోని పెద్ద ఎడ్గి గ్రామంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ కార్డులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. కొత్త రేషన్ కార్డు మంజూరు తో పాటు పాత రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ చారి, మాజీ జిల్లా చైర్మన్ శారద సూర్యకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగు నాయక్, వీరప్ప, శివకాంతప్ప, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక
THURSDAY, 24 JULY 2025

## సంపాదకీయం

# నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖర్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్‌ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్శలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

# మొదలైన ఎన్నికల సందడి..!

**నేతల చూపు రిజర్వేషన్ల వైపు.**

**గ్రామాలలో వేడెక్కిన రాజకీయ సందడి.**

**రిజర్వేషన్లపై ఆశావాహుల ఎదురుచూపు.**



**ప్రజాదర్బార్, యాచారం, జులై 23:**

సెప్టెంబర్ 30వ తేదీ లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం మనందరికీ తెలిసిందే. రాష్ట్రప్రభుత్వం సకాలంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసే దిశగా ముందడుగు వేస్తుంది. బీసీలకు 42% రిజర్వేషన్లను ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా ముందడుగు వేస్తున్నారు.

**పథకాలతో కాంగ్రెస్ ముందడుగు.**

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు రుణమాఫీ అమలు చేశారు. ప్రస్తుతం రేపటినుండి నూతన రేషన్ కార్డులను ఆగస్టు 10వ తేదీ వరకు పంపిణీ చేయనున్నారు. ఎన్నికల నగర మ్రోగేలోపు మరో బ్రతకానికి కూడా పథకానికి కూడా శ్రీకారం చుట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం 18 సం:రాల నుండి మొదలుకొని 55 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు నెలకు ?2,500 ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ముందుగా రాష్ట్రంలో



ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం. అనంతరం సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికలను నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నేతల చూపు మొత్తం రిజర్వేషన్ల వైపు పడింది. ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ వస్తుందోనని లెక్కలు వేసుకుంటున్నారు. గ్రామాలలో ఆశావాహులంతా ఇప్పటికే గ్రూపులుగా ఏర్పడి ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇప్పటినుండి పావులు కదుపుతున్నారు.

**రిజర్వేషన్ల కోసం ఆశావాహుల ఎదురుచూపులు.**

గ్రామాలలో బరిలో నిలిచే ఆశావాహులంతా తమ గ్రామ రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, అమలు చేస్తున్న పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు బిఆర్ఎస్, బిజెపి పార్టీ నేతలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపిస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైంది అని చెప్పుకుంటూ ప్రజల ముందుకు ఓట్లు అడిగేందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. ఏదిఏమైనాప్పటికీ ఈసారి స్థానిక ఎన్నికలు చాలా రసవత్తరంగా జరగనున్నాయని చెప్పుకోవచ్చు. త్వరలో జరగబోయే ఎన్నికలు సందర్భంగా ప్రతి ఒక్కరిలో ఉత్కంఠ నెలకొంది ఆశావాహులకు రిజర్వేషన్లు అనుకూలంగా వస్తాయా లేదా అని మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

# వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క

**పెరుగుతున్న గుండ్లవాగు జలగలంచ ఉధృతి**

**ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశం**

**టోల్ ఫ్రీ నెంబర్ 18004257109**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జులై 23(ప్రజాదర్బార్):**

ములుగు జిల్లా లోని పసర తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరద ఉధృతిని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. బుధవారం నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ములుగు మహాబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ కార్యదర్శులు తమ తమ గ్రామాలలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగిన చర్యలు చేపట్టేలా విధులు నిర్వర్తించాలని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని, జిల్లా ప్రజలకు అందుబాటులో ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఏమైనా సందేహాలుంటే కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కాల్ చేయాలని మంత్రి సీతక్క ప్రజలను కోరారు.రైతులు ముఖ్యంగా విద్యుత్తు షాక్ ప్రమాదాల గురి కాకుండా జాగ్రతగా ఉండాలని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని జాలరులు చేపల వేటకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం



**టిడిపి నాయకుల, కార్యకర్తల విస్తృత సమావేశం.**

**టిడిపి నూతన మండల కమిటీ ఎన్నిక.**

**ప్రజాదర్బార్, యాచారం, జులై 23:**

భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని యాచారం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల మరియు కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ మరియు ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు గుమ్మడి అంజి రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే పార్టీ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొని వచ్చేందుకు అంతా కలిసికట్టుగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం నూతన మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. యాచారం మండల టిడిపి నూతన అధ్యక్షులుగా గౌర నరసింహ, ఉపాధ్యక్షులుగా నక్క వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సపవత్ అర్జున్ నాయక్, కార్యనిర్వాహక కార్యదర్శిగా నాల్ల నరసింహ గుప్త, నర్రె యాదగిరి, కార్యదర్శులు కొమ్ము యాదయ్య, గోట్ట రవీందర్, దేవరకొండ యాదయ్య, కోశాధికారి ఇంజమల్ల దాసు లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ యాచారం మండలంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను బరిలో నిలబెట్టి గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చింతకింది చక్రపాణి, జక్కా రామ్ రెడ్డి, వంగల కృష్ణ, మెట్టు దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. యాచారం మండల టిడిపి నాయకులు కొల్లోజు వీరాచారి, కొంగర వెంకటరెడ్డి, రామిడి హర్షవర్ధన్ రెడ్డి, దండు సుధాకర్ గౌడ్, పగడాల ఆనంద్ యాదవ్, బోధనపెల్లి బుచ్చిరెడ్డి, కొంగల్ల సురేందర్ రెడ్డి, గోరిగ బీరప్ప, కొంగర జంగయ్య, కొండాపూర్ యాదయ్య, కొండాపూర్ యాదయ్య, తెలగమల్ల శ్రీరాములు, నారిమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాల నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జులై 23.**

రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు కల్పన పరిశీలనకు ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల మరియు హాస్టల్ లో వసతులు పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు . ప్రత్యేక అధికారులు వారికి కేటాయించబడిన రెసిడెన్షియల్ పాఠశాలలను పరిశీలించి, వసతులు సౌకర్యాలు కల్పనపై సమగ్ర సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. నివేదిక ఆధారంగా త్వరలో





ప్రిన్సిపాల్స్ మరియు ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అందువల్ల ప్రత్యేక అధికారులు తప్పని సరి వారికి కేటాయించిన రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, వారి ఫీడ్‌బ్యాక్‌ను అందచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థుల మూడో విడత జాబితా విడుదల

**అన్ఫీల్డ్ గ్లోబల్ కోటా సీట్ల భర్తీ**



**ముథోల్ నియోజకవర్గం ప్రతినిధి, జూలై 23(ప్రజా దర్బార్):**

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ), బాసర, మహబూబ్‌నగర్ కేంద్రాల్లోని ఆరు సంవత్సరాల సమీకృత ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశానికి సంబంధించిన మూడో విడత ఎంపిక జాబితాను ఈ నెల 25వ తేదీన కౌన్సెలింగ్ చేయనున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. అలానే, అన్ఫీల్డ్ గ్లోబల్ కోటాలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు గ్లోబల్ ఆప్షన్‌ను ఎంచుకున్నవారి కోసం జూలై 24న కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

**త్వరలో ఎన్సిసి, స్పోర్ట్స్ కోటా సీట్ల భర్తీకి చర్యలు:**

ఎన్సిసి, స్పోర్ట్స్ కోటా విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరిగిన విషయం విధితమే. ఎన్సిసి, స్పోర్ట్స్ అధికారుల పరిశీలన తరువాత తుది జాబితా వెలువడనుంది. తదనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. వివరాల కోసం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్: www.rgukt.ac.in ను సందర్శించాలని కోరారు.

# సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



**నిజాంసాగర్ (జుక్కల్) జూలై 23, ప్రజా దర్బార్:**

డోంగ్లీ మండలంలోని మొఘ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 25 లక్షల రూపాయలు మంజూరు కావడంతో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణం పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మద్నూర్ ఎఎంసీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, నాయకులు శివాజీ పటేల్,నగేష్ పటేల్, దీన్ దయాల్,ఉమాకాంత్ పటేల్, హన్మంత్ పటేల్,యూనుస్ పటేల్,నగేష్ పటేల్,సాయి పటేల్,సంగ్రామ్ పటేల్, మల్లుగొండ,రసూల్, మోహిన్, మధు,మాష్ణాజి,లింగూరాం శంకర్ పటేల్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారిని ఢీ కొన్న కారు

**ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలు**

**ఒక్కరి పరిస్థితి విషమం**



**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి, ప్రతినిధి:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ ప్లాజా వద్ద రాజీవ్ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి.ఐదుగురిలో ఒక్కరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఎల్ ఏం డీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని కరీంనగర్‌లోని ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేడు వైరాలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా మహాసభ

**వైరా/కారేపల్లి ప్రజాదర్బర్ జులై 23**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజె-ఐజెయు) జిల్లా మహాసభలు ఈనెల 24న రేపు గురువారం వైరా పట్టణంలో జరుగుతున్నాయని ఈ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మహాసభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్, రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదిప్, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు వీరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ ఇతర జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. ప్రింట్ ఎలక్ట్రానిక్, డెస్క్ ఫోటో వీడియో జర్నలిస్టులు అందరూ ఉదయం 10 గంటలకు వైరాకు చేరుకోవాలని వారు సూచించారు.

# ఏడతేరపి లేకుండా కురుస్తున్న వర్షం

**- రాజీవ్ రహదారిపై భారీగా చేరిన వరద**

**- రాకపోకలకు ఏర్పడిన అంతరాయం**



**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి, ప్రతినిధి:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ వద్ద ఉన్న రాజీవ్ రహదారిపై భారీగా వర్షపు నీరు చేరింది. మానకొండూరు నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ వరద వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వర్షం ఇలాగే కొనసాగితే, లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్ళలోకి నీరు చేరే ప్రమాదం ఉందని, అలాగే రోడ్డుపై ప్రయాణించే వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

**- ఎరువుల దుకాణాలు తనిఖీ**

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్, జులై 23(ప్రజాదర్బార్, ప్రతినిధి)**
రైతులకు ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ మినీ ట్యాంక్‌బండ్ సమీపంలోని గాయత్రి ఫర్టిలైజర్‌తో పాటు కొండాపూర్ గ్రామంలోని శ్రీ సాయి ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ప్యాకింగ్ లేబుళ్లు, తయారీదారుల వివరాలు, గడువు తేదీలు, రిజిస్టర్లు, రసీదుల పుస్తకాలను పరిశీలించారు. అన్ని రికార్డులు సరిగ్గా నిర్వహించాలని యజమానులకు సూచించారు. రైతులకు అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు విక్రయించాలన్నారు. ఎరువుల కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడిన కలెక్టర్, వారి సాగు చేసిన పంటలు, భూమి విస్తీర్ణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు నకిలీ విత్తనాలు, మందులు కొనకూడదని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు భూసారానికి అనుగుణంగా వాడాలని, అధికంగా వాడితే దిగుబడిపై ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్లు రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల నేపథ్యంలో బిజెపి సన్నాహక సమావేశం



**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
నేరేడుచర్ల మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి, ఎంపిటిసి ప్రభారీలుగా పోకల వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వర్లు, చింతకుంట్ల సోమిరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారిరువురూ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని బలోపేతం చేస్తూ ఈ స్థానిక ఎన్నికల్లో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఓటును బిజెపి కి అనుకూలంగా మలుచుకుంటూ అభ్యర్థులు గెలుచుకుంటూ పోతేనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం అనేది సత్యం. ప్రజల్లోకి పార్టీని, పార్టీ విధానాలని బలంగా తీసుకెళ్లాలంటే ఇది సరైన సమయం అని వారు అన్నారు. ప్రజలను, ప్రజల మద్దతును పొందే మార్గం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఇంకా ఎన్నో పథకాలతో దేశంలో కోట్ల మందికి లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. ప్రతి గ్రామంలోని కార్యకర్తలందరూ సన్నద్ధంగా ఉండాలని జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్థనబోయిన విజయకుమార్, మండల ప్రధాన కార్యదర్శులు పల్లెపంగ వీరబాబు, దిద్దకుంట్ల విజయ్ రెడ్డి, ఆకుల జగతయ్య, అంబటి నాగేశ్వరరావు, గొడ్డేటి పవన్ కుమార్, పుల్లెంల సతీష్, ఉప్పల జగదీష్, పెండెం నాగరాజు, మదనాచారి, కారింగుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు : చెల్పూరి రాము

**సిపిఎం మండల కార్యదర్శి**



**హుజురాబాద్ /ఇల్లందకుంట ప్రతినిధి, జులై 23 (ప్రజాదర్బార్ ):**
ఇల్లంద కుంట మండలం ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంతంగా ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని మండల సిపిఎం కార్యదర్శి చెల్పూరి రాము. అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పరిశుద్ధ పనులకు బ్లీచింగ్ పౌడర్, ట్రాక్టర్ డీజిల్, వీధిలైట్లు వెలగకపోయినా కొత్త లైట్లు వేయించడం విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. వివిధ గ్రామాలలో మనుషులపై కోతులు, కుక్కలు, దాడి చేయడంతో పాటు గొర్రెలు మేకలను చంపుతున్నాయని కుక్కల బెడద కోతుల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# సంపూర్ణంగా విద్యాసంస్థల బంధు విజయవంతం





**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జులై 23,ప్రజా దర్బార్:**
విద్య రంగ సమస్యలు పరిష్కారానికై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన బంధు సంపూర్ణ విజయవంతం అన్ని (పి.డి.ఎస్.యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.సాయి కుమార్ (ఎస్ఎఫ్ఐ)రాష్ట్ర నాయకులు నరహరి అన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్య సంస్థల రాష్ట్ర వ్యాప్త బంధు నారాయణపేట జిల్లాలో సంపూర్ణంగా బంధు పాటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా (పి.డి.ఎస్.యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ సాయి కుమార్ (ఎస్ఎఫ్ఐ)



రాష్ట్ర నాయకులు నరహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలల గడిచిన ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు.

**డిమాండ్స్:-**

- HES ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి.
- ఖాళీగా ఉన్న టీచర్, MEO, DEO పోస్టులు భర్తీ చేయాలి.
- TS ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి.
- పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి.
- అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలి,
- పెండింగ్ మెస్,కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలి.
-అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహలకు స్వంత భవనాలు నిర్మించాలి.
-గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి.
-బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి.
-ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి.
-విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత బస్పాసులు ఇవ్వాలి.
-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి.
-NEP-2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్,పాఠశాలలు,కళాశాలలు స్వచ్ఛందంగా బంధు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల తరగతులను బైకట్ చేసి బందు నిర్వహించడం జరిగింది. మండలంలోని కోటకొండ,ఆబంగాపూర్, తిరుమలాపూర్,బండ కొండ,జాజాపూర్,చర్నపల్లి, సింగారం వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల తరగతులను బైకాట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో (పి.డి.ఎస్.యు) నాయకులు దత్తు, ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, పిడిఎస్ యు నాయకులు నవ్య శ్రీ,మహేశ్వరి, స్వప్న, లక్ష్మణ్, నవాజ్, రవి, గణేష్ విద్యార్థులు పాల్గొన్నారు.




# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

**నిందితుల నుండి 20 తులాల బంగారం, 1.80గ్రా.ల వెండి, బైక్, 2 లాప్ టాప్‌లు, 4 సెల్ ఫోన్‌లు స్వాధీనం**






**నల్లగొండ జులై 23 (ప్రజాదర్బార్)**
గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధిన వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడిస్తూ గత సంవత్సర కాలం నుండి తెలంగాణ రాష్ట్రం లోని రాచకొండ, వరంగల్, సైబరాబాద్ కమీషనరేట్ పరిదిలలో నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో రాత్రి పూట తాళము వేసి వున్న ఇండ్లనే లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న (04) గురు సభ్యులు గల అంతర్ జిల్లా దొంగల ముఠాను నల్లగొండ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. మంగళవారం సాయంత్రం5 గం.లకు నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ వై.సైదులు కు వచ్చిన సమాచారము మేరకు నేరస్థులు నల్లగొండ ఆర్‌టిసి బస్ స్టాండ్ ఎదురుగా వున్న సవేరా లాడ్జ్ లో రూము తీసుకుని అనుమానాస్పదంగా ఉన్న నల్లగొండ జిల్లాకు చెందిన ఉబ్బని యోగేశ్వర్, వల్లూరి యువరాజ్, హైదరాబాద్ కి చెందిన బాలెం రాజేష్, దస్తర్ బండి షఫీ లని పట్టు బడి చేసి విచారించగా నేరాలు అంగీకరించడం తో పలు సెక్షన్ ల కింద కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చడం జరిగిందని తెలిపారు. నిందితుల నుండి 20 తులాల బంగారం, 1.80గ్రా.ల వెండి, బైక్, 2 లాప్ టాప్ లు, 4 సెల్ ఫోన్ లు స్వాధీనపర్చుకుని రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. మరొక నిందితుడు తలారి మనోజ్ గంజాయి కేసులో నల్లగొండ జిల్లా జైల్లో ఖైదీగా ఉన్నాడని, సాయికుమార్, శ్రీకాంత్ లు ఇద్దరు పరారీ లో ఉన్నారని వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఇట్టి కేసును నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నల్గొండ టూ టౌన్ సర్కిల్ సిఐ ఎస్.రాఘవ రావు ఆధ్వర్యంలో పట్టిబడి చేసిన నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై.సైదులు, నల్లగొండ రూరల్ ఎస్సైఐ డి.సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు, కానిస్టేబుల్ లు లావూరి బాలకోటి, శంకర్, జానకిరామ్ యం.ఏ ఫరూక్ లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ లు అందజేయడం జరిగింది.

# మెరుగైన వైద్యం కోసమే పల్లె దవాఖానాల ఏర్పాటు

**-రేగొండ పల్లె దవాఖాన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే**




**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిది జూలై 23.**
గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పల్లెలల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం నాడు భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఎం నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. నియోజకవర్గంలోని పల్లెలల్లో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ వైద్యాధికారి శ్రీదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నరసయ్య, కాంగ్రెస్ నాయకులు పోనుగోడు బ్రహ్మం, మాజీ ఎంపీపీ పున్నం. లక్మి రవి, పి హెచ్ సి డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.



**మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**


గాంధీయ మార్గాన్ని ఆచరిస్తూ, నిరాడంబరతో పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కొరకు అనునిత్యం శ్రమిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు,రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ మాజీ అధ్యక్షురాలు, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదినం సందర్భంగా బుదవారం రేగొండలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి, వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ నాయకురాలుగా ఉన్న మీనాక్షి నటరాజన్ హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, సింప్లిసిటీగా ఉంటుందన్నారు. ఆమె సాధారణ రీతిలో పార్టీ కార్యక్రమాలకు హాజరవ్వడం జరుగుతుందని, అటు ఢిల్లీకి వెళ్ళినా, ఇటు హైదరాబాద్ కు వచ్చినా ఫ్లైట్ లో కాకుండా రైలులో ప్రయాణం చేస్తుందని అన్నారు. 2029 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ఏకైక లక్ష్యంగా మీనాక్షి నటరాజన్ అహర్నిశలు పనిచేస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. వారికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఎమ్మెల్యే వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారు.

# మహేష్ కలలు పుంజుకోవాలంటే... మీ చిన్న సహాయం అవసరం!





**ప్రజాదర్బార్,మానకొండూరు, ఆర్ సి, ప్రతినిధి :**
కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన మార మహేష్ అనే దళిత విద్యార్థి ప్రతిభతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. సామాజిక సంక్షేమ గురుకులాల్లో విద్యనభ్యసించిన మహేష్, ఇటీవల JEE Mains పరీక్షలో SC కేటగిరీలో ఆల్ ఇండియా 17వ ర్యాంక్ సాధించి, దేశంలోనే అగ్రగామి విద్యాసంస్థ NIT త్రిచీలో ఆర్కిటెక్చర్ ఇంజినీరింగ్ సీటు పొందాడు. కానీ... కుటుంబ ఆర్థిక స్థితి అతని కలలకు అడ్డుపడుతోంది. ఓటమి అంచుల వద్ద నిలబడి మహేష్ ఆశలు చిట్లిపోకుండా, ఎవరైనా ముందుకు వచ్చి చేయూత ఇస్తే అతని భవిష్యత్ మారు తుంది. అధిక విలువైన ఫీజులు, ల్యాప్‌టాప్ ఖర్చులు కలిపి దాదాపు రూ. 2 లక్షల పైచిలుకు అవసరం. మహేష్ తండ్రి శంకర్, ఒకప్పుడు యక్షగాన కళాకారుడిగా జీవనోపాధి సాగించిన ఆయన, ఇప్పుడు దినసరి కూలీగా పని చేస్తూ



కుటుంబాన్ని పోషిస్తున్నారు. మీ సహాయం మహేష్ జీవితాన్ని మారుస్తుంది. ఒక ప్రతిభావంతుడైన నిరుపేద విద్యార్థి కోసం... మీ ప్రోత్సాహమే అతనికి భవిష్యత్తు బాటలు వేస్తుంది.

**సహాయం చేయదలిచిన వారు ఈ ఖాతా వివరాలు...! ఉపయోగించండి:**
**తండ్రి పేరు: మారా శంకర్, బ్యాంక్: ఎస్‌బీఐ, తిమ్మాపూర్, ఖాతా సంఖ్య: 62121344171.** IFSC కోడ్: SBIN0020569
ఫోన్/పేమెంట్ నంబర్ (PhonePe / Google Pay): 9908419151
ఒక విద్యార్థి కలలకు మీరు వేసే మెట్టు.. దేశానికి మంచి తలమానికం అవుతుంది.

# 24 గంటల్లో ఓటరు జాబితా తయారీకి గడువు

**శంకరపట్నం, జూలై 23 (ప్రజా దర్బార్)శంకరపట్నం:**
స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందు ఓటరు జాబితా సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు 24 గంటల గడువు విధించారు. ఈ ఆదేశాలతో మంగళవారం కార్యదర్శులు ఒత్తిడిలో ఉరుకులు, పరుగులు పెట్టారు. కుటుంబ సభ్యులు ఒకే వార్డులో ఉండేలా ఓటరు జాబితా రూపొందించాలని అధికారులు సూచించారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం మండల అధికారులు జూమ్ సమావేశం నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం 1 గంట,లోపు జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. సవరించిన ఓటరు జాబితా ప్రచురణ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ గడువు కారణంగా కార్యదర్శులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.

# రింగ్ రోడ్ పనులు పూర్తి చేయాలి



**దండేపల్లి, జూలై 23(ప్రజా దర్బార్) :**
దండేపల్లి మండలం గూడెం నుండి మ్యాదరిపేట్ వెళ్లే రింగ్ రోడ్ పనులు పూర్తి చేయాలని బిజెపి మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు రఘునాథ్ ఎర్రబెల్లి డిమాండ్ చేశారు. బుధవారం వెల్గనూర్ గ్రామంలో బురదమయమైన రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తిగా కుంటు పడిందని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. గూడెం,మ్యాదరిపేట్ మధ్య రోడ్డు వెల్గనూర్ గ్రామంలో రోడ్డు గుంతలు పడి వర్షపు నీరుతో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బందెల రవి గౌడ్,పత్తిపాక సంతోష్,మాజీ అధ్యక్షుడు గోపతి రాజయ్య,నాయకులు చుంచు లక్ష్మి నారాయణ, మోర్పుటాల తులసి, బెడద సురేష్, గౌరీశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

# అదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి



**దండేపల్లి, జూలై 23(ప్రజా దర్బార్)**
ప్రపంచ అదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసీ సేన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పెంద్రం శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అదివాసీలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో పద్మల్ పురి కాకో ఆలయ కమిటి చైర్మన్ కుడిమెత సోము, అదివాసీ సంఘాల నాయకులు రాం పటేల్, కొమురం అనంత్,అత్రం బాదు,మర్సుకొల్ల సంతోష్, శంకర్,కొర్విచెల్మ మాజీ సర్పంచ్ మంగం మాన్కు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ పండగల వన మహోత్సవం కార్యక్రమం



**ప్రజాదర్బార్, యాచారం, జూలై 23:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిన విషయం మనందరికీ తెలిసిందే. యాచారం మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని యాచారం మండల ఎంపీడీవో రాధారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం రోజు మండల పరిధిలోని గునగల్, తమ్మలోని గూడ, కొత్తపల్లి గ్రామాలలో ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. త్వరలోనే యాచారం మండలానికి ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేస్తామని ప్రతి ఒక్కరూ ఈ వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో ప్రతి ఇంటికి పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాండురంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ పరిధిలో 19వ వార్డు సీసీ రోడ్లను ప్రారంభించిన దేశిని కోటి



**హుజురాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, జూలై 23 (ప్రజా దర్బార్):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి 19వ వార్డులో 5 లక్షల రూపాయల సిసి రోడ్డును ప్రారంభించుకోవడం జరిగింది. దేశిని స్వప్న కోటి మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ నిధులు అప్పటి ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిధులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడతల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో నిధులు మంజూరుకు ఇవ్వడం జరిగింది. మా ప్రాంతం ప్రజల తరఫున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ్ బాబు ప్రత్యేక ధన్యవాదములు. చాలా కాలం నుండి ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ రోడ్డు వేయాలని మా దృష్టికి మా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారు ఈ రోడ్డుతో ఈ ప్రాంతానికి చాలా సౌకర్యంగా మెయిన్ రోడ్డుకు దగ్గరగా ఉంటుంది ఎమర్జెన్సీ ఉన్నప్పుడు అంబులెన్స్ గానీ కార్లు గాని ట్రాక్టర్లు గాని రావడానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. కావున ఈ రోడ్డు మంజూరు పట్ల మా ప్రాంత ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్ .ఎర్రం సతీష్ రెడ్డి . ఎలగందులశ్రీహరి. పిట్టల రమేష్. ఉడుత వెంకటేష్. సంకిస సురేష్. రాజ్ కుమార్. రామచంద్రం. శ్రీను.ఆడెపు రాయనర్స్. ఎండి ఖాదర్ . ఎండి రహీం.రాజ కొమురయ్య. చక్రపాణి md. ఇస్మాయిల్. Md జావిద్. తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం..!!




**జూలూరుపాడు (ప్రజాదర్బార్) జూలై 23:**
వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన విద్యాసంస్థల బంధు జూలూరుపాడు మండలంలో విజయవంతం. చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పరిమళ పవన్ కుమార్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా దాదాపు 8,000 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాదిన్నర కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యాశాఖ మంత్రిని కేటాయించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న డీఈవో ఎంఈఓ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. ఈ బందుకు అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థిలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాపలమడుగు హర్షవర్ధన్, సాయి, తేజ, రామ్, చరణ్, వాసు, ఏఐవైఎఫ్ మండల నాయకులు పవన్ కుమార్, నాగరాజు, సంతోష్, కిరణ్ కుమార్, సురేష్ తదితరుల పాల్గొన్నారు.



## వామపక్షాల ఆధ్వర్యంలో
# విద్యాసంస్థల బంద్ విజయవంతం
### విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ

**నేరేడుచర్ల (ప్రజా దర్బార్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలలు,జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయిందని, కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, కొమరాజు వెంకట్, పరిక భరత్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని,దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవివేకమని వారు ఆరోపించారు. అదే విధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఈఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అనిబెని, గుర్తింపు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఇంటర్



కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఎస్ ఫ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాభివృద్ధే ధ్యేయం
### గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తిరుపతి




**దండేపల్లి, జూలై 23(ప్రజా దర్బార్) :**
ప్రజాభివృద్దే ధ్యేయంగా ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ కార్డులను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులలోనే ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టడంతో పాటుగా వాటిని ఆమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటిలను తూచా తప్పకుండా ప్రజలకు అందిస్తూ ప్రజా రంజక పాలన తెలంగాణ లో సాగుతుందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్కరికీ కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇందిరమ్మ రాజ్యంలో స్వచ్ఛందంగా మీ చేతికి రేషన్ కార్డు ఇస్తున్నామని,గతంలో సంక్షేమ ఫలాలు కావాలంటే దళారులను అశ్రయిస్తే తప్పా వచ్చేవి కావని గుర్తు చేశారు. గతంలో రెండు పడక గదులు ఇస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు ఎ ఒక్కరి కూడా ఇవ్వలేదని,తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం లబ్ధిదారులు వాటి నిర్మాణం చకచకా చెపట్టడాన్ని చూస్తుంటే తమ ప్రభుత్వం ఎంత వేగంగా పని చేస్తుందో ఆలోచించాలని కోరారు. మంచిర్యాల నియోజకవర్గం తెలంగాణలోనే నెంబర్ వన్ నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు కృషి చేస్తున్నారడానికి ఇటీవల వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం ఉప ముఖ్యమంత్రితో పాటుగా నలుగురు మంత్రులు రావడమే నిదర్శనమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచంద్, తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, ఎంపీడీవో జాగర్లమూడి ప్రసాద్, ఆర్జీపిఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసి లు ముత్యాల శ్రీనివాస్,ముత్తె రాజన్న, కమాలకర్,నవీన్, మోహన్,ఆర్ఐ బొద్దుల భూమన్న,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పేరుతో గుట్టలు మాయం
### -మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు-



**దండేపల్లి, జూలై 23(ప్రజా దర్బార్) :**
అభివృద్ధి పేరుతో దండేపల్లి మండలం విలువైన గుట్టలను మాయం చేస్తున్నారని మంచిర్యాల మాజీ శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండేపల్లి మండలంలోని రెబ్బనపెల్లి శివార్లలో గల గుట్టలను అభివృద్ధి పేరుతో ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు మాయం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల, సోలార్ ప్లాంట్ ల ఎర్పాటు పేరుతో గుట్టలను పెద్దపెద్ద యంత్రాలతో తవ్వి ఆ మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు.తాము సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, తూతూ మంత్రంగా రెండు టిప్పర్లను పట్టుకొని వెంటనే వదిలి వేశారని,వాటిలో మట్టి నింపిన యంత్రాలను కూడా జప్తు చేయాలని డిమాండ్ చేశారు.మట్టి తవ్వాలంటే టెండర్ పిలిచినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని కానీ ఇష్టారీతిన మట్టిని యంత్రాలతో తవ్వడానికి వీరికి ఎవరూ అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే ఎలాంటి అవినీతి జరిగిన ఊరుకునేది లేదని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక ఇలాంటి పనులు చేయడం ఎంతవరకు సబబో ఆలోచించాలని హితవుపలికారు. జిల్లా యంత్రాంగం ఎమ్మెల్యేకు దాసోహంగా మారిందని తప్పు చేసిన అధికారులపై విచారణ చేపట్టాలని తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయలేదా,తాము అభివృద్ధి పనులకు వ్యతిరేకం కాదని అవినీతి పనులకు మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ వైస్ ఎంపీపీ పసర్తి అనీల్,సహకార సంఘం చైర్మన్ కాసనగొట్టు లింగన్న,నాయకులు అల్లంల సంతోష్ యాదవ్,పత్తిపాక శ్రీనివాస్, కొల్లూరి రవి, నక్క తిరుపతి, గొల్లరాజమల్లు,కొట్టే సత్తయ్య పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి : ఎస్ ఎఫ్ ఐ

**యాదాద్రి(బీబీనగర్) జూలై 23 (ప్రజాదర్బార్)**
పెండింగ్లో ఉన్న 8 వేల 300 కోట్ల స్కాల ర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బంధు పిలుపులో భాగంగా బుధవారం బీబీనగర్ మండల వ్యాప్తంగా బందు విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లోకదాసు పవన్ మాట్లాడుతూ గత ఆరు సంవత్స రాల నుంచి 8 వేల 300 కోట్ల స్కాలర్షిప్ లు పెండింగ్లో ఉన్నాయని, వాటిని విడుదల చేయడం లో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయకుండా కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ప్రజా ప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్షిప్ ల విడుదల చేయడంలో చిత్తశుద్ధి కనబడటం లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే ఎడారిలోనే ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు దాని ఊసి కూడా ఎత్తడంలేదని, ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేస్తామంటున్న ప్రభుత్వం మరోవైపు ఎలాంటి అనుమతులు లేని ప్రైవేట్ విద్యాసంస్థలను స్థానిక ఎమ్మెల్యేలు ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో ప్రవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేవని, విద్యార్థులకు ఇప్పటి వరకు దుస్తులు, పూర్తి స్థాయిలో పుస్తకాలు ఇవ్వలేదని పేర్కొ న్నారు. గురుకులాల్లో విద్యార్థులు రోజు ఫుడ్ పాయిజన్ కు గురవుతున్న కనీసం అధికారులు పరామర్శించడం గాని, సమీక్షించడం కానీ జరపడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల మీద చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారని, అద్దె భవనాలు కూడా కిరాయి కట్టలేక యజమానులు తాళాలు వేసే పరిస్థితి ఉన్నదని, సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, మండల వ్యాప్తంగా అనేక గ్రామాలకు బస్ సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, మండలంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతంపై జిల్లా కలెక్టర్ విద్యార్థిసంఘాల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, మండల వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల ను పరిష్కరించాలని, లేనియెడల ఉన్నత అధికారులను, ఎమ్మెల్యేలను మండల వ్యాప్తంగా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బండారు భగత్, శశి, సాయి, ఫిరోజ్, వంశీ, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో నిర్వహించే న్యాయ సమ్మేళనలో బీసీలందరూ పాల్గొనాలి
### అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన ఓ బి సి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పిలుపు




**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూలై 23,**
ఏబీసీ ఓ బి సి సెల్ ఆధ్వర్యంలో ఈనెల 25న ఢిల్లీలో నిర్వహించే న్యాయ సమ్మేళనమునకు అధిక సంఖ్యలో బీసీలు కదిలి వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కులగనను జరిపి బీసీలకు 42 శాతం శాసనసభలో కేబినెట్ ఆమోదం పొందించి కేంద్రానికి పంపడం జరిగింది కేంద్రం వెంటనే బిజెపి ప్రభుత్వం మోడీ కపట నాటకం ఆడకుండా బీసీ బిల్లును అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ నికి డిమాండ్ చేశారు.అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన చైర్మన్ జేబీ రాజు నాయకత్వంలో పార్లమెంటులోని అన్ని పార్టీలకు బీసీ బిల్లుకు మద్దతుగా బీసీ బిల్లు ఆవశ్యకతను వివరిస్తామని అన్నారు జూలై 25న జరుగు న్యాయ సమ్మేళనానికి తెలంగాణ నుండి అధిక సంఖ్యలో బీసీలు పాల్గొని మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

## హెచ్ఎంఎల్ కాలనీలో నూతన బస్ స్టాప్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, జులై,23,**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ ఎచ్ఎఎల్ కాలనీలో కీ శే శ్రీమతి దుందుముల్ల రాధమ్మ, కీ"శే శ్రీ లక్ష్మి నారాయణ రెడ్డి, శ్రీ దుందుముల్ల వెంకట రంగా రెడ్డి గార్ల జ్ఞాపకర్థంగా దుందుముల్ల ఇంద్రసేనారెడ్డి. నిర్మించిన నూతన బస్ స్టాప్ ను మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. ముఖ్యతిధిగా హాజరై తన చేతుల మీదిగా నూతన బస్ స్టాప్ ను ప్రారంభించారు. అనంతరం ఎచ్ఎఎల్ కాలనీవాసులకు, వృద్ధులకు, విద్యార్థులకు అందరికి అందుబాటులో ఈ నూతన బస్ స్టాప్ నిర్మించిన ఇంద్రసేనా రెడ్డి ని శాలువాతో సత్కారించి అభినందించారు. ఈ కార్యక్రమంలో. ఇంద్రసేనారెడ్డి, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తరమ్మ ఆలయ చైర్మన్ కూన అంత్తయ్య గౌడ్, ఆర్.బాలరాజు, పి. మహేందర్ రెడ్డి, ఇంద్రసేన గుప్తా, డి.లక్ష్మీనారాయణ రెడ్డి, డి. ఎల్లారెడ్డి, డి. సంజీవ రెడ్డి,ఎం. సంజీవ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీరాములు,యాదగిరి, వేణుగోపాల్ రెడ్డి,వర్మ, యాంసాగర్, గౌరిశెట్టి శివ, హఫీజ్ అలీ, ఆరిఫ్, నబి, డాన్ శీను, రమేష్, ఏశ్వంత్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో
# జాప్యం జరగద్దు
### - జిల్లా వ్యవసాయ అధికారి

### చిట్యాలలోని యూరియా గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**చిట్యాల జూలై 23 (ప్రజాదర్బార్)**
రైతులకు సరిపడినంత యూరియాను సరఫరా చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి పి శ్రవణ్ కుమార్ అన్నారు. చిట్యాల మండలంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం, పిఏసిఎస్ పావులలో యూరియా నిల్వలను తనిఖీ చేసి గోడౌన్లలో ఉన్న ఎరువుల నిల్వలను, ఈపాస్ మెషిన్ లో అమ్మకాల వివరాలను, రికార్డులను బిల్ బుక్ లను పరిశీలించి మాట్లాడారు.ఇప్పటికే చిట్యాల మండలంలో 897 మెట్రిక్ టన్నుల యూరియాని పిఏసిఎస్, ఆగ్రో రైతు సేవ కేంద్రం, ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు సరఫరా చేయడం జరిగిందని ఇంకా రైతుల అవసరాలకు సరిపడినంత యూరియా సరఫరా చేస్తామని ఎవరైనా డీలర్లు ఎరువులను ఎం.ఆర్.పి ధరల అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువుల సరఫరా లో రైతులకు ఇబ్బంది కలిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కి కాల్ చేసి సమస్యను తెలపవచ్చని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి పగిడి మరి గిరి బాబు, పిఏసిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా
# నడిపితే కఠిన చర్యలు

**- కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్**



**కుల్కచర్ల,జులై 23(పరిగి, ప్రజాదర్బార్)**
వాహనాదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లుపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ హెచ్చరించారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ రమేష్ కుమార్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేకుండా, సరిగా నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న 14 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.మండల పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపినా , మైనర్లు డ్రైవింగ్ చేసిన, తాగి వాహనాలు నడిపిన సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని అన్నారు.పట్టుబడిన వాహనాలకు మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం జరిమానా విధించారు.ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది, హోం గార్డులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆర్ యుబి, ఆర్ ఓబి పనులు త్వరగా చేపట్టాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, జూలై 23,(ప్రజాదర్బార్):**
మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆర్ యు బి, ఆర్ ఓబి పనులు త్వరగా చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన సికింద్రాబాద్ రైలు నిల యంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్, శ్రీవాత్సవలను, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్ ఆంజనేయ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ ఏ.హెచ్ మల్లికార్జున్ లను మర్యాద పూర్వ కంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ..ప్రయాణికులు ఇబ్బందులను గుర్తిం చి ఇకనైనా మల్కాజిగిరి నియోజకవర్గంలో ని ఆర్ యు బి, ఆర్ ఓబి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని, వాటిని ప్రజలకు అందు బాటులోకి తేవాల కోరారు. దీనికి రైల్వే జన రల్ మేనేజర్, రైల్వే అధికారులు సానుకూ లంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మురు గేష్, మేకల రాముయాదవ్, డోలిరమేష్, సురేందర్ రెడ్డి, శోభన్ బాబు, ప్రభాకర్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, నయీం, శ్రీకాంత్, సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రములో అమలవుతున్న మహాలక్ష్మి

**ఉచిత బస్సు ప్రయాణంలో ప్రయాణించిన 200 కోట్ల మహిళా ప్రయాణికులు, సుమారు 6700 కోట్ల రూపాయలు**



**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి :**
తేది 23జూలై 2025 నాటికి ఆదా చేసుకున్న సందర్భంలో ఈ రోజు కామారెడ్డి బస్సు స్టేషన్‌లొ జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం గురించి సందేశం ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమంలొ జిల్లా SP శ్రీ రాజేష్ చంద్ర, ASP కుమారీ చైతన్య రెడ్డి. ఆర్డిఓ వీణ మరి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలొ DM శ్రీమతి కరుణ శ్రీ కామారెడ్డి గారి అధ్యక్షం వహించారు మరియు ఇట్టి కార్యక్రమంలో డిపో సూపెర్వైసోర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. మరియు ఇట్టి కార్యక్రమంలో రోజు ఉచిత ప్రయాణం చేసే మహిళా ప్రయాణికురాలకు బహుమతులతో పాటు శాలువాతో సన్మానించారు. స్కూల్ విద్యార్థులచే ముగ్గుల పొటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేసినారు. వీటితో పాటు ఆరు స్పెషల్ టూర్ ప్యాకేజీ కర పత్రాలను జిల్లా కలెక్టర్ గారు విడుదల చేశారు.

## ఎరువుల షాపులను తనిఖీ చేసిన అధికారులు



**మెదక్ ప్రతినిధి జూలై 23 ప్రజా దర్బార్:**
నకిలీ విత్తనా లను ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని మెదక్ ,ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు , టౌన్ ఎస్ఐ అమర్, హెచ్చరించారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తాసి ల్దార్ లక్ష్మణ్ బాబు, ఎస్సై అమర్ కలిసి ఎరువుల షాపులు పి ఎసి ఎస్ కార్యాలయంలోని ఎరువులను తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్ట్రర్‌లు, బిల్ బుక్కులను పరిశీలించారు.రైతులు ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులు ఇవ్వాలని, దుకాణాల ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు. .ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలు, ఎరువులే ఉన్నాయా, విక్రయాలకు సంబంధించి రైతుల వివరాలు, వారి పేరు నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏఈవో రాజ శేఖర్ , సీఈఓ సాయికుమార్ , కానిస్టేబుల్ రవి,సిబ్బంది ఉన్నారు.

# మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షునిగా అవకాశం కల్పించండి

**తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి**

**గాంధీభవన్ ఇన్చార్జి టిపిసిసి ఉపాధ్యక్షులు పి కుమార్ రావుకు వినతి**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) జులై 23 (ప్రజాదర్బార్):**
మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నాకు అవకాశం కల్పిస్తే జిల్లాలో అందరి ని ఒక తాటిపైకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని... స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా ప్రతి కార్యకర్తను ఓ సైనికుడిలా తీర్చిదిద్దుతానని తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్ కు వెళ్లి తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, తొర్రూరు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మెరుగు మల్లేశం లతో కలిసి గాంధీభవన్ ఇన్చార్జి టీపీసీసీ ఉపాధ్యక్షులు పి కుమార్ రావు కు మహబూబాబాద్ డిసిసి అధ్యక్షునిగా నాకు అవకాశం కల్పించాలని హనుమాండ్ల తిరుపతిరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను కిందిస్థాయి వరకు తీసుకువెళ్లి ప్రజలకు తెలియజేస్తూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్నిచోట్ల గెలుపొందేలా కృషి చేస్తామని అన్నారు. అనంతరం కాకిరాల హరి ప్రసాద్ రావు, రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మెరుగు మల్లేశం లు మాట్లాడుతూ సేవ చేసే కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి తిరుపతి రెడ్డి అని తిరుపతి రడ్డికి జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే జిల్లాలో అందరి సపోర్టు తిరుపతిరెడ్డికే ఉంటుందని అంతేకాకుండా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా పలువురికి ఉన్నత విద్యను అభ్యసించడానికి చాలామంది పేద విద్యార్థులకు సహకారం అందించిన వ్యక్తి తిరుపతి రెడ్డి అని అలాంటి వ్యక్తికి జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పిస్తే మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేకుండా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, జులై 23(ప్రజాదర్బార్, ప్రతినిధి)**
వర్షాకాలంలో ఎక్కువగా వ్యాపించే కాలానుగుణ వ్యాధులపై వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం పట్టణంలోని బంగల్ పేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్





మాట్లాడుతూ వర్షాల కారణంగా రోగుల సంఖ్య పెరిగే అవకాశముందని, అలాంటి పరిస్థితుల్లో వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరై, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆసుపత్రి పర్యటన సందర్భంగా రోగుల నమోదు, రోగనిర్ధారణ పరీక్షలు, మందుల పంపిణీ వంటి అంశాలపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి, వాటిని సమగ్రంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మందుల గదిని పరిశీలించి అందుబాటులో ఉన్న ఔషధాల వివరాలు, గడువు తేదీలను తెలుసుకున్నారు. టీకాల గదిని తనిఖీ చేసారు.పారిశుద్ధ్యం విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేట్ హాస్పిటళ్లలు ధీటుగా అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారికి భరోసా ఇచ్చారు.ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి(భువనగిరి) జూలై 23 (ప్రజాదర్బార్)**
ఆసుపత్రిలో డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో పల్లె దవాఖానని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరా అని పరిశీలించారు. ఎంఎల్ హెచ్పి అందుబాటులో లేకపోవడం తో ఎక్కడికి వెళ్లారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా సిబ్బంది అందుబాటులో ఉంటూ సమయానికి వైద్యం అందించాలని, సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రి కి రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలకి వేసే వాక్సిన్ ప్రక్రియ సరళి ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన చిన్న పిల్లల తల్లులని ఏ ఆసుపత్రి లో డెలివరీ జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నందున ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ సూచించారు. రెగ్యులర్ గా చిన్న పిల్లలకు వాక్సినేషన్ వేయిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని రుస్తాపురం గ్రామంలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి, స్కూల్ కి ఎంత మంది టీచర్స్ హాజరు అయ్యారని, అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. స్కూల్ లో చదువుకోవడానికి ఎంత మంది విద్యార్థులు వస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నదని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వంటగదిని పరిశీలించి, వంటకు ఉపయోగించే వంట సరకు నాణ్యతను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నార లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. పదవ తరగతి చదివే విద్యార్థులను బుక్స్ తీసి చదివించారు. ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధనలు కొనసాగించాలని కోరారు. ఇప్పటి నుండే ఫైనల్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలి అన్నారు. ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, మన జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎరువుల దుకాణాల తనిఖీ





**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
హుజూర్నగర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రవి మరియు నేరేడుచర్ల వ్యవసాయ అధికారి షేక్ జావేద్ తో కలిసి నేరేడుచర్ల మండలంలో గల ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో భాగంగా పద్మ ఫర్టిలైజర్ షాప్ ను తనిఖీ చేశారు. అదేవిధంగా పిఎసిఎస్ ను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువుల డీలర్లు అందరు కూడా నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలని తెలిపారు. అధిక ధరలకు యూరియా అమ్మినట్లు తెలిసినట్లయితే లైసెన్సును రద్దు చేస్తామని మరియు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు, అదే విధంగా మండలంలో సరిపడు యూరియా నిల్వలు ఉన్నాయి కాబట్టి రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు, ధాఫలవారీగా యూరియా అందుబాటులో ఉంటుంది కాబట్టి ఒకేసారి రైతులెవరు తీసుకు పోవద్దని, ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు తీసుకువెళ్లాలని రైతులకు తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇక రోజులు లెక్కపెట్టుకోవాల్సిందే

**-బిసి రిజర్వేషన్ల పేరుతో కపట నాటకం**

**-బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి**

**-కాంగ్రెస్, బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరిన నేతలు**



**జిల్లాప్రతినిధి పెద్దపల్లి, జులై23(ప్రజాదర్బార్):**
బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కపట నాటకాన్ని ప్రజలు గమనిస్తున్నారని బిజెపి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. పెద్దకల్వలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పయ్యావుల శ్రీనివాస్, మానుక శ్రీనివాసుతో పాటు పలువురు నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆద్వర్యంలో బిజెపిలో చేరారు. కాషాయ కండువాకప్పిన గుజ్జుల వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆపసోపాలు పడుతోందని విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నారని, గ్రామాల్లో తిరగలేని పరిస్థితి వారికి నెలకొందని ఎద్దేవా చేశారు. ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లినట్లేనేని, కాంగ్రేసు నాయకులు ఇక రోజులు లెక్కబెట్టుకోవాల్సిందేనని గుజ్జుల స్పష్టం చేశారు. పెద్దపల్లిలో ఈసారి జరగబోయే ఎన్నికల్లో అత్యధిక ఎంపిటీసి, జడ్పిటీసీ, కౌన్సిలర్లను గెలిపించుకొని తమ సత్తా చాటుతామని, కార్యకర్తలకు అండగా ఉండి విజయతీరాలకు చేరుస్తానని గుజ్జుల కార్యకర్తలకు భరోస కల్పించారు. రాబోయే స్థానిక, మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించబోతోందని, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం పార్టీలో చేరిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, దేశంకోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ విధానాలతో ప్రభావితమయ్యామని పేర్కొన్న ఆయన, భవిశ్యత్తులో దేశంకోసం, ధర్మంకొసం పనిచేస్తామని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పెగడ మల్లేష్, భూషనవేన శ్రీనివాస్, నాంసాని రాజ్ కుమార్, బొల్లం అంజయ్య, నెత్తెట్ల రాజు, బత్తుల రాజకుమార్, అరికే అరవింద్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పర్స సమ్మయ్య, పల్లె సదానందం, పర్శ శంకర్, ఒడ్నాల లక్ష్మయ్య, నాంసాని తిరుపతి, పయ్యావుల సమ్మయ్య, నాంసాని రాములు తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ సముద్రంలో వర్షానికి కూలిన ఇల్లు



**కుల్కచర్ల,జులై 23(పరిగి, ప్రజాదర్బార్)**
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని కుస్మ సముద్రం గ్రామ పంచాయతీలో పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన ఎల్లేరి జయలక్ష్మికి చెందిన ఇల్లు కూలిపోయిందని కన్నీరు మున్నీరయ్యారు. ప్రస్తుతం జీవనోపాధి నిమిత్తం పట్టణంలో పని చేసుకొని జీవనం సాగిస్తున్నానని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి కొరకై దరఖాస్తు చేసుకున్న నిరాశే ఎదురయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారనే నమ్మకంతో ఎదురు చూస్తున్నానని ఎల్లేరి జయలక్ష్మి వేడుకుంటున్నారు.



## బోనాల పండుగ వస్తుంది

# రోడ్డు మరమ్మతు చేయండి

**కనీసం మొరం కుట్టిచ్చిన సరిపోతుంది**

**దళిత స్మశాన వాటిక రోడ్డు పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి**

**ఎమ్మార్పీఎస్ సంఘాల ఆవేదన**

**జులై 23 ప్రజాదర్బార్ పెద్దకొత్తపల్లి**

కొల్లాపూర్ మండల పరిధిలో ని నార్లాపూర్ గ్రామ దళితుల స్మశాన వాటికకు ఎవరైనా స్వర్గస్తులైతే వారిని స్మశాన వాటికకు తీసుకొని వెళ్లడానికి దారి వెంట మొత్తం బురద, ముందే వర్షాకాలం కాబట్టి? వర్షపు నీరు మరియు చుట్టుపక్కల ఇండ్లలో ఉన్న వాళ్లు నీరు పోయడంతో! రోడ్డు మొత్తం చాలా దరిద్రంగా మారి పాదాచార్యులు స్మశానవాటికకు వెళ్లలంటే మొత్తం రోడ్డు వెంట ఉన్న ఫాకర పట్టిన రోడ్డు వెంట వెళ్తుంటే పాదాచారులు చెప్పులు వేసుకొని బురదలో దిగబడి బురధలోనే పాదరక్షకులు ఇరుక్కొని పోయే పరిస్థితి ఉంది కాబట్టి సదరు గ్రామపంచాయతీ కార్యదర్శి సత్వరమే ఒక 10 ట్రాక్టర్ల మట్టిని రోడ్డు వెంబడి కొట్టించాలని అదేవిధంగా వచ్చేనెల ఫస్ట్ వీక్ లో బోనాల పండుగ ఉంది కాబట్టి బోనాలు మోసుకునే వెళ్లే భక్తులు ఆ రోడ్డు వెంట వెళ్తారు కాబట్టి కచ్చితంగా గ్రామపంచాయతీ నిధుల నుంచి 10 ట్రాక్టర్ల గట్టు మోరాన్ని కొట్టించాలని, ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు ఇది ఒక్క విషయం కాదు గ్రామంలో ఎక్కడ చూడు! రోడ్ల వెంట భురధమయం మరియు సీసీ రోడ్డు కు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు లేక రోడ్డు మీదనే బట్టలు ఉతకడం వేస్ట్ వాటర్ రోడ్డు మీద పోయడం ద్వారా రోడ్డు మొత్తం ఫాకార పట్టి, చాలామంది జారీ కింద పడిపోయారు కాబట్టి గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది చేత రోడ్ల మీద బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని అదేవిధంగా స్మశాన వాటికకు వెళ్లే దారిలో మరియు బోనాల పండుగ సందర్భంగా 10 ట్రాక్టర్ల గట్టి మోరాని కొట్టించి దళితులకు న్యాయం చేయాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ అధికార ప్రతినిధి డీకే మాదిగ, గ్రామ అధ్యక్షులు చారకొండ రామ్ మాదిగ, ఉపాధ్యక్షులు బైరబోగుల నిరంజన్ మాదిగ, పి సలాకర్ వర్మ మాదిగ, గ్రామ కార్యదర్శులు శ్రీకాంత్ మాదిగ, రాము మాదిగ, ప్రధాన కార్యదర్శి చారకొండ నిరంజన్ మాదిగ, కోశాధికారి బైరపోగుల రాజు మాదిగ, ప్రచార కార్యదర్శి, వీరపొగు వెంకట స్వామి మాదిగ, గౌరవ సలహాదారులు చారకొండ రాముడు, మరియు, చారకొండ కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ దళిత నాయకులు పాల్గొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు



# ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వ, పరిసరాలను పరిశీలించి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మేరకు ఔషధ నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైరహాజరు కాకూడదని తెలిపారు.

గర్భిణులను ప్రసవం కొరకు సురక్షిత ప్రాంతాలకు తరలించి వారి ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఔషధాల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు నైపుణ్యం అవసరం

**కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్**

**కోదాడ, జులై 23(ప్రజాదర్బార్):**

విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఎంతో దోహదపడుతుందని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పీఎం శ్రీ బాయ్స్ హై స్కూల్ నందు కోదాడ, హుజూర్నగర్ రెండు డివిజన్ల పరిధిలోని పీఎం శ్రీ పాఠశాలల సైన్సు మరియు గణిత ఉపాధ్యాయులు 36 మందికి రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమ ముగింపు సందర్భంగా వారి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చక్కటి గుణాత్మక విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలతో ల్యాబ్ ను ఏర్పాటు చేసింది అన్నారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ల్యాబ్ లు దోహదం చేస్తాయన్నారు. జిల్లా సైన్స్ అధికారి లామ్ దేవరాజు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్సు ఆసక్తిని పెంచి భావి భారత శాస్త్రవేత్తలుగా, ఆవిష్కర్తలుగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేసిందన్నారు. రిసోర్స్ పర్సన్స్ కిషన్,ప్రశాంత్, రఘు లు రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ, హుజూర్నగర్ సైన్స్,గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## శివాలయంలో గోపూజ, స్వామి వారి

# ఘనంగా మాస కల్యాణోత్సవం

**హుజూర్నగర్:జూలై 23: ప్రజా దర్బార్**

మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివారి జన్మనక్షత్రము అయిన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఉదయం మహన్యాస రుద్రాభిషేకం ,అనంతరం గోపూజ శ్రీ స్వామివారి కల్యాణమును గ్రామ పురోహితులు శ్రీ కొంకపాక రాధాకృష్ణమూర్తి , యాతవాకిళ్ల భాను కిరణ్ శర్మ అత్యంత వైభవంగా జరిపించారు . అనంతరం పురోహితులు రాధా కృష్ణమూర్తి మాట్లాడుతూ మాస కల్యాణ విశిష్టతను గురించి వివరించారు. మాస కళ్యాణాలు దైవ సంబంధమైనవని ఇవి దేవుళ్ళ, దేవతల కళ్యాణమును సూచిస్తాయని అన్నారు. ఇవి సమాజంలో ఐక్యతను, సంతోషాన్ని పెంపొందిస్తాయని అన్నారు. శ్రావణమాసంలో శివునికి ప్రత్యేక పూజలు చేస్తారు ఎందుకంటే శివుడు లోక కళ్యాణం కోసం హాలాహలం సేవించిన మాసంగా చెబుతారు అని వివరించారు. తదుపరి మంత్రపుష్పనీరాజనంలు ,భక్తులకు తీర్థ ప్రసాదములు వినియోగం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ల శంబిరెడ్డి,ఆలయ రేనివేషన్ కమిటీ చైర్మన్ షాగం రెడ్డి శంభిరెడ్డి , రేనివేషన్ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ ,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్‌లను

# వెంటనే విడుదల చేయాలి




**హుజూర్నగర్ :జూలై 23: ప్రజా దర్బార్**

మెల్లచెరువు మండల కేంద్రంలో డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో ఉన్న ప్రైవేటు ,గవర్నమెంట్ స్కూల్స్ ను డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో బందు చేయించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కార్పొరేటు, ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25% ఉచిత అడ్మిషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి అని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలను పెంచాలని విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ ఇవ్వాలని ,డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మెడికల్ అశోక్ వెంకటేశ్వర్లు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కొండాపూర్ ఏరియా హాస్పిటల్‌లో

# వైద్యుల దినోత్సవం



**శేరిలింగంపల్లి ప్రజా దర్బార్ ప్రతినిధి జూలై 23**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా, వీరులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం జరిపారు నూతనంగా ఏర్పడిన లిఆఫీస్ పేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్యం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో Dr. చంద్రశేఖర్ , మరియు Dr. అనురాగిణి ( సూపర్డెంట్) మరి కొంతమంది డాక్టర్లకు సన్మానించి డాక్టర్లు చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రతిరోజూ చేసే అచంచలమైన సేవ మరియు త్యాగాలను కొనియాడారు. మానవత్వం పట్ల వారి కరుణ, ధైర్యం మరియు నిబద్ధతకు అందరు వైద్యులకు వందనం చేశారు. వారు చేసిన సేవలు అన్నిటిని ప్రశంసించి డాక్టర్ లందరికీ శాలువాలతో, పుష్పాలతో, సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, రమణ , నరసింహ, లక్ష్మీనారాయణ గౌడ్, ఆనంద్ గౌడ్, కరుణాకర్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రామకృష్ణ, లయన్స్ క్లబ్ అసోసియేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బస్టాండ్‌లో

# ఘనంగా మహాలక్ష్మి సంబరాలు



**కోదాడ,జూలై 23( ప్రజాదర్బార్):**

తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తెచ్చినట్లు కోదాడ ఎం వి ఐ జిలాని తెలిపారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా బుధవారం కోదాడ బస్ స్టేషన్ లో మహాలక్ష్మి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా మహిళలు స్వతంత్రంగా నిర్ణయం తీసుకునేలా,పుట్టింటికైనా,ఇష్ట దైవాన్ని దర్శించుకోవడానికైనా రాష్ట్రంలో ఎక్కడికెళ్లడానికైనా మహిళలు స్వతంత్ర నిర్ణయం తీసుకునే సామర్థ్యం పెంచుకుంటున్నారు. కూరగాయల అమ్మే మహిళలు, ఆస్పత్రులకెళ్లే రోగులు, కాలేజీలు, ఆఫీసులకెళ్లే విద్యార్థినులు, ఉద్యోగినులకు ప్రయాణం తప్పనిసరి. వృద్ధ మహిళలు, సంపాదన లేని మహిళలకు, ప్రయాణ ఖర్చు భారం లేకుండా పేదల మహాలక్ష్మి పథకం ఊరటనిచ్చింది అన్నారు.

అనంతరం కోదాడ డిపో మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల మంది ప్రయాణించారని అన్నారు.దీని ద్వారా ఆర్టీసీ బలోపేతం అవుతోందని పేర్కొన్నారు.కోదాడ డిపో పరిధిలో 1,25,5494 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసినారన్నారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా ప్రయాణం చేసిన ఐదుగురు మహిళలకు సన్మానించి జ్ఞాపకను అందజేశారు.అలాగే మహాలక్ష్మి పథకం మీద వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగ శ్రీ , ఏఎస్ఐ టి రాజా,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలు ఉన్నందున

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-** జిల్లాలో భారీ వర్షం సూచనలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ బుధవారం రోజున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే లో లెవెల్ బిరుదులను దాటే ప్రయత్నాలు చేయవద్దని అవసరమైతే 100 లేదా 8712670551 నంబర్ ని సంప్రదించాలన్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు వద్ద ప్రవాహం ఉన్న వంతెనలు కల్వర్టు రహదారులపై ప్రజలు దాటవద్దని జలాశయాలు చెరువులు కుంటలను చూడడానికి వెళ్లకూడదని సూచించారు. ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ముంపు ప్రాంతాలకు ప్రజల రక్షణ తక్షణ సహాయం కోసం విపత్తు ప్రతిస్పందన దళాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రతి పాఠశాలలో

# ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-** జిల్లాలోని ప్రతి ప్రాథమిక ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని జిల్లా అకాడమిక్ మానటీరి అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ అన్నారు. గ్రంథాలయాల శక్తివంతీకరణ అంశంపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సంస్కృతిని పెంపొందించేందుకు లైబ్రరీ నిర్వహణ పుస్తకాల ఎంపిక విద్యార్థుల పటనాభివృద్ధి పెంపు ఉపాధ్యాయుల సహకారం వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో జిల్లాలో 45 కాంప్లెక్స్ ల నుంచి 90 మంది కాంప్లెక్స్ స్థాయి రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లతోనే

# మానవాళికి ప్రాణవాయువు

### మున్సిపల్ కమిషనర్ రమాదేవి

**కోదాడ,జులై23(ప్రజాదర్బార్):** పచ్చని చెట్లను పెంచితేనే మానవాళికి ప్రాణవాయువు అందుతుందని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ ప్రైమరీ స్కూల్ లో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడు ట్రస్టు సభ్యుడు చారుగండ్ల రాజశేఖర్ వెంటి లెటర్ తో ఆక్సిజన్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు, పైడిమర్రి సతీష్,పందిరి సత్యనారాయణ, షేకు శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, మహంకాళి హుస్సేన్, పబ్బ గీతా, రమణ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# బొగత..మూసివేత

### పర్యాటకులు సహకరించాలి

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఆటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్



**వాజేడు/ములుగు జిల్లా,జులై 23(ప్రజాదర్బార్):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల సందర్శకుల భద్రత దృష్ట్యా, బొగత జలపాతాలను తేదీ 23.07.2025 నుండి మూసివేయ బడునని జిల్లా ఆటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముత్యంధార, కొంగల, మామిడిలోద్ది, కృష్ణపురం జలపాతాలను కూడా పర్యాటకుల భద్రతా కారణాల దృష్ట్యా శాశ్వతంగా మూసివేయడం జరిగిందని, ఈ జలపాతాలను సందర్శించడానికి ఎవరికీ అనుమతి లేదని,ఈ సలహాను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించి, అవసరమైన అటవీ %ఒ% పోలీసు కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. తిరిగి పై జలపాతాలను సందర్శించే తేదీలను తర్వాత ప్రకటిస్తామనీ జిల్లా ఆటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ధరూర్ మండలంలో

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

### బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు




**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 23( ప్రజా దర్బార్):** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తలిగింది.నేడు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశం లోరేవుల పల్లి,మార్లవీడు,పాగుంట మరియు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు వారికి పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# చిల్డ్రన్స్ మినీ పార్క్

### ఎమ్మెల్యే జారే కు ఆహ్వాన పత్రికనిచ్చిన సభ్యులు

అశ్వారావుపేట ప్రజా దర్బార్ జూలై 23

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గల షిరిడి సాయి నగర్ 1 లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 26న చిల్డ్రన్స్ మినీ పార్కును ప్రారంభిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్ర మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను గండుగులపల్లిలో తన క్యాంపు కార్యాలయంలో కలుసుకొని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి చిల్డ్రన్స్ మినీ పార్కును ప్రారంభించవలసిందిగా ఆహ్వానించామని తెలిపారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరాటంతో సానుకూలంగా స్పందించారు అని అన్నారు. పిల్లలు సాయంత్రం వేళ, సెలవులప్పుడు సరదాగా ఆడుకోవటానికి అన్ని రకాలుగా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొఠారి చలపతిరావు, కోటగిరి మోహన్ రావు, జూపల్లి బ్రహ్మారావు, కంచర్ల రమేష్, పెన్నాడ శీను, తదితరులు పాల్గొన్నారు



## భూ భారతి అర్జీలపై

# క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలి

### వరద ప్రభావిత ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



**కోదాడ, జులై 23(ప్రజాదర్బార్):** భూ భారతి ఆర్జిలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం కోదాడ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సూర్యనారాయణ తో కలిసి అదనపు కలెక్టర్ పి రాంబాబు భూ భారతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకి సూచించారు. రెవిన్యూ సదస్సు లో 904 ధరఖాస్తులు వచ్చాయని, అందులో 196 సాధాబైనమా ధరఖాస్తులు ఉన్నాయని, 588 మందికి నోటీసులు ఇవ్వటం జరిగిందని అలాగే 16 మంది రైతుల భూ సమస్యలు పరిష్కరించటం జరిగిందని ఈ సందర్భంగా తహసీల్దార్ అదనపు కలెక్టర్ కి వివరించారు.వర్షాకాలం లో కోదాడ మున్సిపాల్టీ లో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని ఖమ్మం రోడ్డు లో ఉన్న షిర్డీ సాయి నగర్ బ్రిడ్జి ని అధికారులతో కలిసి పరిశీలించి మున్సిపల్ కమిషనర్ కి పలు సూచనలు చేశారు.తదుపరి 100 రోజుల కార్యాచరణ లో భాగంగా కోదాడ మున్సిపాల్టీ 8 వ వార్డు బాలాజీనగర్ లో అదనపు కలెక్టర్ మొక్కలు ప్రజలకి పంచి నాటినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలను తీసుకోవడం మాత్రమే కాకుండా, వాటిని బాధ్యతగా పరిరక్షించాలి. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. పర్యావరణాన్ని మెరుగుపర్చడంలో ప్రతి ఇంటి భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఆర్ ఐ రాజేష్, భవాని, రాజయ్య, శ్రీకాంత్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో కరీంనగర్‌ను

# ఒక మోడల్‌గా తీర్చిదిద్దండి

### హైదరాబాద్ తర్వాత కరీంనగర్ ఆదర్శంగా ఉండేలా కృషి చేయండి

### సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి పెట్టండి

### అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

### నగర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తా

### ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించాను

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

### మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో భేటీ

### అభివృద్ధి పనులపై చర్చ

**ప్రజాదర్బార్,కరీంనగర్ టౌన్..** అభివృద్ధిలో కరీంనగర్ ను తెలంగాణ రాష్ట్రంలోనే ఒక మోడల్ గా తీర్చిదిద్దాలని, అందుకోసం మున్సిపల్ అధికారులు సమష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. అన్ని రంగాల్లో హైదరాబాద్ తర్వాత కరీంనగర్ ఆదర్శంగా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నీ రాజేందర్ రావు కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు కరీంనగర్ నగర అభివృద్ధి పనులపై కమిషనర్ తో చర్చించారు. శానిటేషన్, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు, ఇతరత్రా సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో రోడ్లు, కాలనీల్లో నీరు నిలవకుండా మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు. కరీంనగర్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పెండింగ్లో పెట్టకుండా చూడాలని చెప్పారు. కరీంనగర్ అభివృద్ధి విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పలు అంశాలను చర్చించినట్లు రాజేందర్రావు కమిషనర్ కు వివరించారు. కరీంనగర్ నగర ప్రజలు ఎలాంటి సమస్యలతో ఇబ్బందులు పడకుండా వ్యవహరించాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత కరీంనగర్ ను ఆదర్శంగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని తెలిపారు. కరీంనగర్ ను ప్రయోగాత్మక నగరంగా తయారు చేయాలనీ, తెలంగాణ రాష్ట్రంలో ఏ నగరమైనా, పట్టణమైనా కరీంనగర్ నే ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దాలని కమిషనర్ ను కోరారు. కరీంనగర్ నగర అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయిస్తానని రాజేందర్ రావు పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తూ మంచి పేరు తీసుకురావాలని రాజేందర్ రావు తెలిపారు. అధికారుల తరఫున ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో రోడ్లపై నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని వాహనదారులు, ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా మ్యాన్ హెూల్స్ ఉన్నచోట హెచ్చరిక బోర్డులు తగిలించాలని సూచించారు. కరీంనగర్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని రాజేందర్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు మడుపు మోహన్, ఆకుల నర్సన్న, ఆర్ష మల్లేశం, గంట శ్రీనివాస్, కోటగిరి భూమా గౌడ్, మాచర్ల ప్రసాద్, కట్ల సతీష్, పాడిశెట్టి భూమయ్య, జక్కని ఉమాపతి, కోడూరి రవీందర్ గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్, సాజిద్, పిట్టల రవీందర్, లక్ష్మీనారాయణ, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీరాములు, కర్ర రాజశేఖర్, విలాస్ రెడ్డి, పత్తేం మోహన్, లింగంపల్లి బాబు, మూల రవీందర్ రెడ్డి, బెతి సుధాకర్ రెడ్డి, ఆకుల ఉదయ్,కొలగాని అనిల్, గుమ్మడి రాజకుమార్,ఆటేపు వేణు, కమాటం అనిల్, ముద్దసాని క్రాంతి, బట్టు వరప్రసాద్, సిక్కిందర్, షేక్ ఖాన్, గడ్డం శ్రీనివాస్ , జెరూపోతుల వాసు, మీరజ్ పాషా, గండి శ్యామ్, గండి గణేష్, గుర్రము అశోక్,శంకర్, బత్తిని కన్నయ్య గౌడ్, సిరాజ్, అనంతుల రమేష్,రాజేష్ బొబ్బిలి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గాన్ని

# దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### ఘట్టుప్పల్ లో రేషన్ కార్డుల పంపిణీ



**మునుగోడు జులై 23 (ప్రజాదర్బార్)** మునుగోడు నియోజక వర్గ అభివృద్ధికి నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.బుధవారం మునుగోడు నియోజకవర్గం, గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మునుగోడు నియోజకవర్గంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి ప్రారంభమవుతున్నదని, నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల పై ప్రత్యేకంగా సమీక్షించాలని,నియోజక వర్గ అభివృద్ధికి నియోజక వర్గాన్ని దత్తత తీసుకోవాలని ఎం ఎల్ ఏ జిల్లా కలెక్టర్ తో కోరారు. గట్టుప్పల్ మండలంలోఇంకా కొన్ని గ్రామాలను చేర్చాల్సి ఉందని, అదేవిధంగా మండలంలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, మౌలిక వసతులు లేవని వాటన్నిటిని పూర్తిచేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు.ప్రత్యేకించి మునుగోడు నియోజక వర్గంలో విద్య ,వైద్యంపై ఎక్కువ దృష్టి పెట్టాలని, నియోజక వర్గంలో చిన్న చిన్న కారణాల వల్ల కొంతమంది పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని, అందువల్ల ఈ సమస్యలను పరిష్కరించాలని, ప్రత్యేకించి ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అడిగిన వారందరికీ తమ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు ఇస్తున్నామని,కార్డులు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని, సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో ఎక్కడా లేదని, తమ ప్రభుత్వం పెన్షన్లతో పాటు, రుణమాఫీ చేశామని, చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రేషన్ కార్డులు, సన్న బియ్యం చారిత్రాత్మక పథకాలని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఇంకా చాలామంది పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అవసరం ఉన్నాయని,చిన్న చిన్న కారణాలవల్ల అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు రాలేదని, ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డులు రానివారు దరఖాస్తు చేసుకుంటే విచారణ చేసి మంజూరు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యంలో అక్రమాలకు పాల్పడవద్దని, సన్న బియ్యం వచ్చిన తర్వాత రేషన్ షాపులపై ఒత్తిడి పెరిగిన దృష్ట్యా కొత్త షాపుల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పాపిస్తామని చెప్పారు. భూ భారతి ద్వారా రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 12లోగా పరిష్కరిస్తామని, గట్టుప్పల్ మండలంలో సాదా బైనామాల దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయన్నారు. రైతులు వరితో పాటు, ప్రత్యమ్నయ పంటలు వేసుకోవాలని కోరారు.డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో

# ఒకరికి తీవ్ర గాయాలు



**హుజూర్నగర్, జూలై 23, ప్రజా దర్బార్** చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండలం చిలుకూరు గ్రామానికి చెందిన కందుకూరి కోటేష్ (30) వృత్తిరీత్యా తాపీ పని చేస్తుండేవాడు. యధావిధిగా రోజులాగే పనికి వెళుండగా దొండపాడు గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద జగ్గయ్యపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో కోటేష్ కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై బాధితుడి కుటుంబ సభ్యులు చింతలపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

## మేక రాజు పుట్టినరోజు సందర్భంగా

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**ప్రజాదర్బార్ న్యూస్/జనగామ రూరల్:** నర్మెట్ట మండలం వెల్దండ గ్రామానికి చెందిన మేక రాజు పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి సేవా సదన్ అనాథ వృద్ధ ఆశ్రమంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో పుట్టినరోజు జరుపుకుంటున్న మేక రాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఇప్పుడున్న యువత ఆదర్శంగా భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాథలకు వృద్ధులకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో బొల్లం అవినాష్,గోరంతల వెంకటేష్, మరియు ఆశ్రమ నిర్వాహకులు రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఎరువులు అందుబాటులో ఉండేలా

# తగిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 23 (ప్రజా దర్బార్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన లక్ష్యమని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు,యూరియా,ఎరువులు ఇబ్బంది కలగకుండా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గోదాంలోని స్టాక్ పరిశీలించి నిల్వల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యతలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ ఈ-పాస్ యంత్రములో నమోదు ప్రక్రియను పరిశీలించి వివరాలు సమగ్రంగా ఉండాలని సూచించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు. ప్రైవేటు డీలర్ల వద్ద రైతులు అధిక ధరలకు కొనుగోలు చేసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత తలచకుండ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మల్దకల్ కేంద్రంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో స్టాక్, బిల్లులు,లైసెన్సులు,నిబంధనల ప్రకారం నమోదులు తదితర అంశాలను పరిశీలించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులే కాక డీలర్లపై కూడా ఉందని తెలిపారు. ఎరువుల స్టాక్ వివరాలు బోర్డుపై స్పష్టంగా ప్రతిరోజూ ప్రదర్శించాలనీ అన్నారు. స్టాక్ బోర్డులోని సమాచారం నిజమైన నిల్వలకు సరిపోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని స్టాక్ వివరాలు కచ్చితంగా రిజిస్ట్రార్ లో నమోదు చేయాలని, ఎరువుల ధరలు నియమాలకు లోబడే ఉండాలని అన్నారు. అన్ని విక్రయాలు ఈ పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరగాలని, లైసెన్స్ లేకుండా అమ్మకాలు చేయరాదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్ ఝాన్సీ, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు తిమ్మ రెడ్డి,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# విద్యార్థులకు బుక్స్ అందజేత



**మాడుగుల జులై 23 (ప్రజా దర్బార్)**
కలకొండ గ్రామంలో జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రెండు నోట్స్ బుక్కులు రెండు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ కలకొండ గ్రామ అభివృద్ధికి పాఠశాలల అభివృద్ధి కొరకై నా వంతు సాయం ఎల్లప్పుడూ చేస్తానని, అదేవిధంగా కలకొండ గ్రామ ప్రజలందరూ తమ వంతు సాయం చేసి గ్రామ అభివృద్ధిని అత్యున్నతమైన స్థాయిలో ఉంచాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది.. ఈ కార్యక్రమాల్లో.గొర్రె హనుమంత రెడ్డి. గొర్రె రామ్ రెడ్డి. బూరెల సుమన్ గౌడు. బచ్చుమోని మల్లేష్ యాదవ్.చింతపల్లి మల్లేష్ గౌడ్. నరసింహ గౌడ్. డొంకి సాయిలు. డొంకి సైదులు, నాగిళ్ల మాసయ్య, మేకల సైదులు. బూరెల శీను. అంబోజు నరసింహ. కావలి బుచ్చయ్య. ఎండి జాంగిర్. ఎండి జాఫర్. తాండ్ర మల్లేష్. గోరంట్ల వెంకటయ్య. గోరంట్ల సురేష్. డొంకి రాజు. నక్కరికంటి యాదయ్య. నక్కర కంటి వెంకటయ్య. నాయిని నాగేష్. సముద్రాల వెంకట్ యాదవ్. మహిపాల్. బాలమోని యాదయ్య. తదితరులు పాల్గొన్నారు

## వైద్యులు అందుబాటులో ఉండి
# మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**తాండూర్ జులై 23( ప్రజాదర్బార్ )**
ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటలో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఐ సి యు, డయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డ్, జనరల్ వార్డ్,ఐ సి టి సి ల్యాబ్, గర్భిణీ లకు చికిత్స అందించే సెంటర్ ను ఆసుపత్రి లో ప్రతి రూమ్ ను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది హాజరయ్యారని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఓపి ని తనిఖీ చేశారు.ఆసుపత్రి కి వచ్చిన పేషంట్ కు వివిధ పరీక్షల నిమిత్తం ప్రవేట్ ల్యాబ్ కి పంపించ రాదని, ఆదేశించారు.మందుల రూమును పరిశీలించి అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఆసుపత్రిలో పై భాగం కురవకుండా తగిన ఏర్పాట్లు చేయాలనీ, అక్కడక్కడ ఉన్న చిన్న చిన్న మైనర్ రిపేర్ పనులను చేయించాలని పంచాయతీ రాజ్ ఇ ఇ ఉమేష్ కుమార్ కు ఆదేశించించారు. అనంతరం మాత, శిశు ఆరోగ్య కేంద్రం ను పరిశీలించారు. వివిధ విభాగా ల కు సంబందించిన గదులను పరిశీలించారు. రోజుకు ఎంత మంది గర్భిణీ స్త్రీ లు వస్తున్నారు, రికార్డ్స్ రాస్తున్నారా, సరిపోను మందులు అందుబాటులో ఉన్నాయా, పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలని,ఆసుపత్రి పై భాగంలో వర్షపు నీరు నిలువ కుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదనంతరం కొడంగల్ మెడికల్ కళాశాల కు సంబంధించి నూతన భవననిర్మాణ పనులను పరిశీలించారు. అన్ని మౌలిక సౌకర్యాలతో కళాశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జి జి ఎచ్ మాలతీ, సూపరింటెండెంట్ సునీత తహసీల్దార్ తారా సింగ్, ఆర్ ఎం ఓ ఆనంద్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహ రెడ్డి,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, కాంట్రాక్టర్ చంద్ర శేఖర్ ఇ ఇ ఉమేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరద ముప్పును
# సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

**డేంజర్ బొమ్మలతో బారికేడ్లు ఏర్పాటు చేయాలి**
**పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి**
**పర్యాటకులు సహకరించాలి**
**మంత్రి సీతక్క**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జులై 23(ప్రజాదర్బార్):**
భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లాలో ఎలాంటి ప్రాణా నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం సాయంకాలం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షుతన వరదలపై సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు పాల్గొన్న ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు వరద ముప్పును ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను మంత్రి సీతక్క అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి పొర్లు ఉండడంతో పర్యాటకులు జల పాతాళ వద్దకు వెళ్లకుండా కట్టడి చేస్తూ పలు రకాల బొమ్మలతో కూడిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.వరదల కారణంగా ప్రాణం నష్టం జరగకుండా నివారించాలని అన్నారు. నిరంతరం అధికారులు 24 గంటల పాటు విధులను నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. భారీ వర్షాలు కురిస్తే గ్రామాలను ముంచేస్తుందని, 1986 సంవత్సరంలో జరిగిన సంఘటన భయాందోళనలు గురిచేసిందని, తిరిగి 2022, 2023 సంవత్సరాలలో పలు రకాల సంఘటనలు జరిగాయని వివరించారు. గతంలో ఇదే ప్రాంతంలో టోర్నాడో సుడిగాలి కారణంగా లక్షలాది చెట్లు కూలిపోవడం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నీరు గ్రామాల్లోకి రాకుండా ఏటూరునాగారం, మంగపేట మండల సమీపంలో కరకట్టల నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నిరంతరం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాలని అన్నారు. రాత్రి వేళలో వరద ముప్పు జరుగుతుండడంతో ప్రాణ నష్టం జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని జరిగే ముప్పును అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు.అత్యవసర సమయాలలో డబ్బులను వాడుకోవడానికి కలెక్టర్లకు ఇటీవలనే సిఎం ప్రత్యేక నిధులను కేటాయించారని, రాష్ట్రంలోనే ములుగు జిల్లాను రెడ్ జోన్ గా వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారని తెలిపారు.ఈనెల 27 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రభుత్వ ఉద్యోగులు సెలవులపై వెళ్లవద్దని కోరారు. చేపల వేటకు వెళ్లే వారిని కట్టడి చేయాలని, ప్రమాదకరంగా ఉన్న రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు, డేంజర్ బొమ్మ లతో బారికేడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాలలో కురుస్తున్న వర్షం నీటిని బయటి ప్రాంతాలకు తరలించడానికి పలు రకాల వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**కలెక్టర్ దివాకర టి ఎస్:**
వరద ముప్పును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, ముందస్తుగా నాలుగు బోట్లను ఏర్పాటు చేయడంతో పాటు ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ టి ఆర్ ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. జిల్లాలో 800 పైగా పలు రకాల చెరువులు ఉన్నాయని, ప్రస్తుతం వాటిలో మీరు నిలకడగా ఉందని, లోతట్టు గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను పలు ఆస్పత్రులకు తరలించడం జరిగిందని, ముక్కు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు.

**ఎస్పీ డాక్టర్ శబరిష్:**
భారీ వర్షాల కారణంగా 11 స్థలాలలో ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉండడంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని, డిడిఆర్ఎఫ్ బలగాలను సిద్ధం చేశామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు చేపడుతున్న పనులను మంత్రికి వివరించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లమ్మకు నివాళులర్పించిన
# అంతటి పారిజాత నరసింహ గౌడ్



**చిట్యాల జులై 23 (ప్రజాదర్బార్)**
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి మల్లమ్మ గత కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. బుధవారం ఆమె దశదినకర్మలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.
ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ దేశగోని మల్లమ్మ, పాల సంఘం చైర్మన్ యాదయ్య, మాజీ ఉపసర్పంచి ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు కాటం సత్తయ్య గారు కాజా పాషా యదులు కాంగ్రెస్ నాయకులు దేశమైన మల్లేశా గోలి శంకరయ్య ఉంగరాల పటేల్ చింతకింది వెంకటేష్ విరమల మల్లేష్ మేడి కృష్ణ మేడి రాజు గోలి నరేష్ గోలి అరవింద్ అరూరి శివ, మేడి సాయి ఐతపాక రమేష్ బైకాని స్వామి యాదవ్ మంకాల లింగయ్య పాల్గొనడం జరిగింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం అవసరం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హసన్ పర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**



**హనుమకొండ ప్రజాదర్బార్ జూలై 23:**
వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఓపి విభాగాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పేషెంట్స్ తో కలెక్టర్ మాట్లాడి ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీని సందర్శించి మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. ఈ-ఔషధి పోర్టల్ లో ఫార్మసికి కావాల్సిన మందుల ను ఎలా ఇండెంట్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాలకు మందులను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఎన్సిడి కార్యక్రమంలో బీపీ,షుగర్ లాంటివి ఏ విధంగా స్క్రీనింగ్ చేస్తున్నారని, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులను ఏ విధంగా అందుతున్నాయి అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తొలగింపు ప్రతిపాదనలో ఉన్న ఆరోగ్య కేంద్రంలోని పేషంట్ వార్డ్, థియేటర్లను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ను పరిశీలించి నమూ నాలను ఏ విధంగా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణము ఉండాలని, నిరంతరం పరిశుభ్రతను పాటించా లన్నారు. అవ సరమైన మందులు అన్ని ఫార్మసీలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, యుపిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ భార్గవ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాగు నీటి పైప్ లైన్‌లు, డ్రైనేజీ పనుల మంజూరుకు కృషి చేస్తా

**అల్వాల్, జులై 23 (ప్రజాదర్బార్) :**
డివిజన్‌లో తాగునీటి సమస్య తలెత్తకుండా, మురుగు నీరు నిలవకుండా డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డిని కలిసి తన డివిజన్ లో అత్యవసరంగా చేపట్టవలసిన మంచినీటి పైప్ లైన్, డ్రైనేజీ పైప్ లైన్ పనుల మంజూరు కొరకు వినతిపత్రం అందజేయడం జరిగిందని కార్పొరేటర్ వెల్లడించారు. సాను కూలంగా స్పందిం చిన ఆయన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఆయనతో పాటు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఉన్నారు.



## ఆయుష్ ఆరంభించిన
# మొదలుకాని వైద్య సేవలు

**మాకు హాస్టల్ వసతి, ట్రాన్స్పోర్ట్ సౌకర్యం లేదు మెడికల్ కాలేజ్**
**అపరిశుభ్రంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి**
**సి.టీ స్కానింగ్, MRI స్కానింగ్ సేవలు అందుబాటులోకి తేవాలి**
**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**



**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి జులై 23.**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ఆయుష్ ఆసుపత్రి, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పరిశీలించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు , మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సహకారంతో భూపాలపల్లికీ మెడికల్ కాలేజీ మంజూరు చేయించి, తరగతులను కూడా ప్రాంభించుకోవడం జరిగింది. ఇప్పటికే 3వ అకాడమీక్ ఇయర్ క్లాస్ లు కూడా జరుగుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా అన్ని డిపార్ట్మెంట్ల ప్రొఫెసర్ల కొరత ఉంది. తక్షణమే ప్రభుత్వం ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లను మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా విద్యార్థులు తన ద్రుష్టి కీ తీసుకొచ్చిన ప్రధానాంశాలు ఒక్కటి హాస్టల్ వసతి మరియు రవాణా వసతి (బస్సు) కావాలని కోరారు.అలాగే తక్షణమే ఏసీ బస్సులను కొనుగోలు చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలని అదే విధంగా త్వరతగతిన హాస్టల్ బిల్డింగ్ మరియు మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అందుకు కావాలంటే జిల్లా డిఎంఎఫ్టి నిధులు ఉపయోగించాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు.



అనంతరం ఆయుష్ హాస్పిటల్ సందర్శించి చేసి ఇటీవల రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ గారు ఆయుష్ ఆసుపత్రి ప్రారంభించి నెలలు గడుస్తున్నా నేటికి వైద్య సేవలు అందుబాటులోకి రాకపోవడం దురదృష్ఠకరం అని ఏద్దేవా చేశారు. ఏదీ ఏమైనా వెంటనే ఆయుష్ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని అందుకు కావలిసిన టెక్నీకల్, నాన్ టెక్నికల్ సిబ్బంది మరియు పరికరాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తనిఖీ చేయడం జరిగింది.ఇక్కడ ప్రధానముగా హాస్పిటల్ నీట్ నెస్ లేదు, మొత్తం నీళ్లు చెత్తతో హాస్పిటల్ లోపల మరియు ఆవరణలో అపరిశుభ్రంగా ఉంది. అదే విధంగా పేషెంట్లకి టైం ప్రకారం,మెనూ ప్రకారం భోజనం ఇవ్వడం లేదని మా దృష్టికి పేషంట్స్ తీసుకువచ్చారు. ఇక్కడ చిన్న పిల్లల వార్డులో వెంటిలేటర్ మరియు సి.టీ స్కానింగ్, ఎమ్మారై స్కానింగ్ లను జిల్లా డి ఎం ఎఫ్ టి నిధుల నుండి మంజూరు చేసి వైద్య సేవలను మరింత మేరుగుపరచాలని వైద్య ఆరోగ్యం శాఖ మంత్రి ని మరియు జిల్లా కలెక్టర్ ను కోరారు. అదే విధంగా ఇక్కడ శానిటేషన్ కాంట్రాక్టర్ మరియు సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వెంట భూపాలపల్లి పట్టణ మరియు జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, సొసైటీ చైర్మన్ మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరులో
## డీసీసీ కార్యదర్శి ఎం.డి.
# ఘనంగా ఇర్ఫాన్ జన్మదిన వేడుకలు



**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి, ప్రతినిధి:**
కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలో డీసీసీ కార్యదర్శి ఎం.డి. ఇర్ఫాన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మైనారిటీ సెల్ నాయకులు ఎం.డి. తాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండ్ర సురేష్, అజర్, ఎం.డి. రౌఫ్, అమిర్ ఖాన్, రూమన్, మౌషార్ఫ్, అలి తాప్, శ్రీనివాస్, రాజు, సాయి చరణ్, హరీష్ నాయకులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం

**ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ఏఐ ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఉస్మాన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 23( ప్రజాదర్బార్)**

ప్రజలందరూ సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు అనారోగ్యం పాలు అయ్యిన వెంటనే డాక్టర్స్ ను సంప్రదించాలని ఏఐ ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఉస్మాన్, 23వ వార్డు నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గల వెంకటేశ్వర కాలనీకి చెందిన 23వ వార్డులో మెడిక్యూర్ ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో ఏఐఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఉస్మాన్, 23వ వార్డు నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ....వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఉచిత వైద్య శిబిరంలో మెడిక్యూర్ ఆసుపత్రి డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారని తెలిపారు. బిపి షుగర్ పరీక్షించి సంబంధిత మందులను రోగులకు అందజేశారు.ఉచిత వైద్య శిబిరాన్ని 248 మంది ఉపయోగించుకోవడం



అభినందనీయమని కొనియాడారు. 23వ వార్డు ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని మహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. 23వ వార్డులో ఏ సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకొని రావాలని ఆయన సూచించారు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఎం ఐ ఎం ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికూర్ ఆసుపత్రి సూపర్వైజర్ సంతోష్, సిబ్బంది, మహమ్మద్ షరీఫ్ మహమ్మద్ జలీల్ మహమ్మద్ బిలాల్ మహమ్మద్ రఫీ మహమ్మద్ షాయిబాజ్ మహమ్మద్ సమీర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం అవసరం

**జర్నలిస్టులకు అండగా ఉంటా**

**ప్రతి ఒక్క జర్నలిస్టుకు సొంతిల్లు**

**ప్రమాద బీమా**

**ప్రెస్ క్లబ్ ఏర్పాటు - మేఘారెడ్డి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 23 (ప్రజా దర్బార్)**

సమాజంలో జర్నలిస్టులకు, జర్నలిజానికి ఎంతో గౌరవం ఉందని, విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి అవసరమని ఒక్క జర్నలిస్టు తప్పు చేసిన జర్నలిజానికే అది మచ్చులా మారుతుందని జర్నలిస్టులు నిజా నిజాలను ఎత్తిచూపుతూ నిక్కచ్చి వార్తలు రాయాలని, జర్నలిజం విలువలు కాపాడేందుకు ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి జిల్లా చిట్యాల రోడ్డులోనీ ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (%×జీఖ%) తృతీయ మహాసభలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.కొందరు జర్నలిస్టులు నాయకుల గుర్తింపు కోసం వెంపర్లాడతారని జర్నలిజం అనేది పార్టీలకతీతంగా పనిచేస్తూ నిజాలను నిర్భయంగా రాయాలన్నారు.వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గురించి ఎవ్వరు కూడ ఆహా ఓహో వార్తలు రాయాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పథకాల మంచిని మంచిగా చెడును చెడుగా రాస్తే చాలు అన్నారు.వ్యక్తులపై ఉన్న వేదాభిప్రాయాలను వ్యక్తిగతంగానే ఉండనివ్వాలని జర్నలిజన్లో వ్యక్తిగత వ్యత్యాసాలకు తావివ్వకుండా వార్తలు రాస్తే బాగుంటుందని ఆయన సూచించారు.ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసేలా వార్తలుండాలని ఆయన కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారని జర్నలిజానికి రాష్ట్ర సర్కార్ పూర్తిస్థాయి గుర్తింపు నిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం లోని జర్నలిస్టులకి ఎలాంటి ఇబ్బంది రాకుండా తాను చూసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వటం తో పాటు ఇంటి నిర్మాణాలు చేపడతామన్నారు.ప్రతి జర్నలిస్టుకు ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయిస్తామన్నారు.వనపర్తి నియోజకవర్గం గత 60 ఏళ్ల నుంచి అభివృద్ధిలో ముందుందని ఆయన అన్నారు.రాజావారి కాలంలోనే వనపర్తి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఉండేదని, ఆ కాలంలోనే అన్నదాతల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సప్త సముద్రలు నిర్మించిన చరిత్ర వనపర్తి నియోజకవర్గంకు ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి జిల్లాలో ఈ మహాసభలు నిర్వహించి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్అలీ ని అభినందిస్తూ ఆయన సన్మానించారు.తాను పదవిలో



ఉన్నంతకాలం జర్నలిస్టులకు అండగా ఉంటానని.. ఎక్కడ ఏ సమస్య ఉన్న మండలాల వారిగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి మండలంలోనూ జర్నలిస్టులకు ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ , జిల్లా నూతన అధ్యక్షులు మాధవరావు, జిల్లా కార్యదర్శి రాజు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు జిల్లాలోని ఆయా మండలాల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం పేద ప్రజల సంక్షేమం

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ**

**తన నియోజకవర్గం వరంగల్ తూర్పులో ఇందిరమ్మ ఇల్లుల నిర్మాణం, మహాలక్ష్మి పథకం పురోగతులపై కలెక్టర్‌తో కలిసి తనికి చేసిన మంత్రి సురేఖ**



వరంగల్ ప్రజాదర్బార్ జులై 23

పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యుఎంసి పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట ఎస్సీ కాలనీ ప్రాంతంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్థానిక కార్పొరేటర్ కావేటి కవితలతో కలిసి ఇళ్ల నిర్మాణ పనులను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ప్రతులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ అధికారులతో కలిసి దేశాయిపేట ఎస్సీ కాలనీలో కలియ తిరుగుతూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని, నియోజకవర్గానికి 3500 ఇల్లు మొదటి విడతలో మంజూరయ్యాయని, రెండో విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులను ఏమాత్రం ఆలస్యం చేయడం లేదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మధ్య దళారుల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తున్నదని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిస్థితిని 10 లక్షల రూపాయలకు పెంపు,కొత్త రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి కల ఇందిరమ్మ ఇల్లు సొంతమయ్యేలా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడుదల రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల దేవదాయ శాఖకు 176 కోట్ల రూపాయలు ఆదాయం లభించిందని మంత్రి తెలిపారు. గతంలో చేసిన అభివృద్ధి తప్ప గత 10 పది ఏళ్లలో అభివృద్ధి జరగలేదన్నారు. కొండ దంపతులు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల వల్లే ప్రజలు ఆశీర్వదించడం వల్ల ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని, తూర్పు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తూ అన్ని డివిజన్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న షాదిఖానను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. మహిళలు తలచితే ఏదైనా సాధిస్తారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 6 గ్యారంటీలు మహిళల పేరు మీదే నామకరణం చేయడం జరిగిందన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు 200% కాస్మెటిక్ చార్జీలను పెంచడం, పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు మెప్మా ద్వారా కుట్టించిన యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు అందించి ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలను బలోపేతం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, తూర్పు లోని 5 మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ ద్వారా ఐదు బస్సులను అద్దెపై నిర్వహించుకొనుటకు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెనుకబడిన తరగతుల వారికి కమ్యూనిటీ హాల్ లకు బదులు మ్యారేజ్ హాల్ లను నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని, పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు చెల్లింపులు జరుపుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళ సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రుణం ఇప్పించడం జరుగుతుందన్నారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకునేలా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో మధ్య దళారుల సమయం లేకుండా చూడాలని, అలాంటి దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శుభం, కార్పొరేటర్ బసవరాజు కుమార్ బల్దియా ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ స్టార్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత మడివాల్ అశోక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జులై 23,ప్రజా దర్బార్:**

జాతీయ స్టార్ అవార్డు ల ప్రధానోత్సవం సందర్భంగా విజయవాడ లోని గుజ్జుల సరళ దేవి కళ్యాణ మండపంలో సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా నారాయణపేట మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ మడివాల్ అశోక్ నేషనల్ స్టార్ ఎక్సలెన్సీ అవార్డుని అందుకున్నారు. ముఖ్య అతిథిగా సినీ హీరో భానుచందర్ హాజరై మాట్లాడుతూ మనదేశంలో ఏడు రాష్ట్రాలలో మార్షల్ ఆర్ట్స్,



నృత్యం,యోగ, సంఘ సేవ, భారత నాట్యం,కరాటే మాస్టర్స్ ఇలా విశేషాలు కలిగిన వారికి అవార్డులు ఇవ్వడానికి వైవికే వారు సర్వే నిర్వహించారని తెలిపారు. అందులో భాగంగా జిల్లా కేంద్రానికి చెందిన అశోక్ మాస్టర్ కు నేషనల్ సార్ ఎక్సలెన్సీ అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే శివాజీ మహారాజ్ బొమ్మ, ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు.



# మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**మహాలక్ష్మి పథకంతో మహిళలకు లబ్ది**

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జులై23(ప్రజాదర్బార్)**

మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం గా తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలో



మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రవేశ పెట్టి 200 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయి.దీని వల్ల రూ.6680 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అయ్యిన సందర్భంగా బుధవారం వికారాబాద్ బస్ స్టాండ్ లో సంబరాలు నిర్వహించారు.రోజు ప్రయాణంలో చేసే మహిళలకు సన్మానం,మెమెంటో అంద జేశారు. మహా లక్ష్మి పథకం గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమానాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం చాలా మంది మహిళలు ఉపయోగించు కుంటున్నారని, మహిళ సాధికారత సాధించడానికి మహాలక్ష్మి పతాకం కృషి చేస్తుందన్నారు. రూ.39 కోట్ల మహిళలు ఆదా చేసుకున్నారని తెలియజేశారు.మహిళలు దూరంగా వెళ్లి జాబ్ చేసుకునేందుకు ఈ స్కిం ఎంతో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. వికారాబాద్ కు 36 కొత్త బస్సులు వచ్చాయని,స్పీకర్ కృషి వల్లే కొత్త బస్సులు వచ్చాయని అన్నారు.యాదగిరి గుట్ట కు కూడా కొత్త బస్సులు నడపాలని అభ్యర్థనలు వచ్చాయి.త్వరలో ప్రారంభిస్తామన్నారు.మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంతో మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ అరుణ,డిపో ఇంచార్జి దాసు, బస్టాండ్ కాంట్రాలర్ రామస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, విజయ్, మహిళలు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూలై, 23**

జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ కి చెందిన పి.హనుమంత్ రావు తండ్రి పి.నారాయణ (63), 125 - గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ కి చెందిన మహమ్మద్ అజ్మాత్ అలీ తండ్రి మహమ్మద్ అహ్మద్ అలీ (72) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్. వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పి.హనుమంత్ రావు కు 2,00,000/- రూపాయలు, మహమ్మద్ అజ్మాత్ అలీకి 1,50,000/- రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా చింతల్ ఎమ్మెల్యే గారి కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు.

ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో. కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మల్లేష్ గౌడ్, పాపులు గౌడ్, విఠల్, మల్ల చారి, అయోధ్య, వెంకటేష్, రాజా భాయ్, షమీమ్ బేగం, దుర్గా, ఫర్జానా బేగం పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య నాసా కాంటెస్ట్‌లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 23 (ప్రజా దర్బార్)**

వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డు నందు గల శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులు గత సంవత్సరం లో నిర్వహించిన నాసా కాంటెస్ట్ లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతిని సాధించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ జవహర్ బాబు పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాల లో వనమోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు.ఇలాంటి విద్యార్థులలో వైజ్ఞానిక, సృజనాత్మ ధోరణిని కలిగిస్తాయని పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏజీఎం భాస్కర్ రెడ్డి కో ఆర్డినేటర్ శివరాం రెడ్డి, విద్యార్థులకు మెమంటోస్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జవహర్ బాబు, సి ఇంచార్జ్ శివ కుమార్, డీన్ అచ్యుతా రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి

**బిఆర్ఎస్ నాయకుల చిల్లర రాజకీయాలు మానుకోవాలి**

**పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం**

**పినపాక, జులై 23, ప్రజాదర్బార్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని కొందరు బిఆర్ఎస్ నాయకులు పనిగట్టుకుని కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేయడం వారి స్థాయిని దిగజార్చుకునే ప్రయత్నం అని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం బుధవారం అన్నారు. గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా జరుగుతున్న పేకాట స్థావరాలపై దాడులకు సంబంధించి మండల కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో ఇదంతా కాంగ్రెస్ పార్టీని అభాసపాలు చేయాలని దురుద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు ఆడుతున్న నాటకమని మండల ప్రజలు గమనిస్తున్నారన్నారు. పేకాట రాయలుగా పేరుపొందిన ప్రతిపక్ష పార్టీ నాయకులు రానున్న స్థానిక ఎన్నికల్లో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడబోతుందని, ఇటువంటి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం ప్రజలు చెబుతారన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం లేని వారిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా, నాయకులుగా ప్రకటించి పబ్బం గడుపుకునే కుటిల రాజకీయాలను బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలని కనీస జ్ఞానం లేకుండా ప్రవర్తించే ప్రతిపక్ష పార్టీ నాయకులకు చంపపెట్టుగా స్థానిక ఎన్నికలే తగిన గుణపాఠం ప్రజలు చెబుతామని తెలిపారు.

## ఘనంగా ఆజాద్ చంద్రశేఖర్,
# బాలగంగాధర్ తిలక్ వేడుకలు



**మక్తల్ జులై 23 ప్రజా దర్బార్**

మక్తల్ నియోజకవర్గం నారాయణపేట జిల్లా స్థానిక మక్తల్ పట్టణంలోని నారాయణపేట రోడ్డు నందు బాలగంగాధర్ తిలక్ ఆజాద్ చంద్రశేఖర్ జయంతి పూజా కార్యక్రమం జరుపుకోవడం జరిగింది స్వాతంత్రం నా జన్మ హక్కు అని నినాదించి స్వాతంత్ర ఉద్యమం కోసం నిరంతరం పరితపించిన దేశ నాయకులను స్మరించుకోవాలని అన్నారు అదేవిధంగా నారాయణపేట రోడ్డు నుండి నారాయణపేట జిల్లా రోడ్డును బాల గంగాధర్ తిలక్ తిలక్ మార్గ్ గా నామకరణం చేస్తున్న మా అన్నారు ఎంపీడీవో ఆఫీస్ శ్రీరామ్ నగర్ చౌరస్తా నందు ఆజాద్ చంద్రశేఖర్ అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించి అదేవిధంగా ట్యాంక్ బండ్ నుండి చందాపూర్ వరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్గంగా నామకరణం చేస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రఖండ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్, పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, బజరంగ్దళ్ నారాయణపేట జిల్లా సహా సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, సాహ సంయోజక్ మూర్తి, శివ, అనిల్, పరశురాం, అక్షయ్, నాగరాజ్, మని కంఠ, ఆనంద్, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు
# ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**యాదాద్రి(భువనగిరి) జూలై 23 (ప్రజాదర్బార్)**

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలో మందాపురం గ్రామంలో ఆలేరు నియోజకవర్గం లోని అన్ని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుమారుడి సక్ఫాల్ పటేల్ జన్మదిన



సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మంచి భవిష్యత్తు కల్పించి వారు ఒక మంచి స్థాయిలో ఉండాలన్నదే తమ అభిప్రాయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు అందరూ టీచర్లు చెప్పినది మంచిగా నేర్చుకొని ఒక మంచి స్థాయికి ఎదగాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో మంచి విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విదార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందితే విద్యార్థులకు కలెక్టర్ సైకిళ్లు పంపిణీ చేయడం ఎంతో సంతోష దాయకం అన్నారు. విద్యారులు అందరూ పోటీ తత్వంతో చదువుతూ అందరు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలన్నారు. వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ దొరకాలంటే తల్లిదండ్రులు పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థకి పెద్దపీట వేసిందని అన్నారు. ప్రభుత్వ నియోజకవర్గం లోని విద్యార్థులందరికీ ఉచితంగా షూస్ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. మన జిల్లాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చదివిన ప్రభుత్వ స్కూల్ నుండి ఈ కార్యక్రమం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మన జిల్లా కూడా గత సంవత్సరం విద్యా వ్యవస్థలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు. జిల్లాలో పేద విద్యార్థులని గుర్తించి వారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు పరిస్థితి చూసి అ విద్యార్థిని దత్తత తీసుకొని చదివించడం అజ్ఞగుతుందన్నారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. కొన్ని గ్రామాల్లో మూత పడిన పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యాయని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక అడ్మిషన్స్ వచ్చాయని, ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, మందాపురం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మాలతి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత స్థానాలకు
# ఎదిగేందుకు చదువే ఆయుధం

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**లింగంపల్లి, హన్మాజీపేట**

**విద్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ**



**వేములవాడ, జూలై - 23, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

విద్యార్థుల ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు ఆయుధమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హన్మాజీపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? అనే వివరాలను ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ తరగతి గదిని పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. నిరుపయోగంలో ఉన్న గదులను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అందుబాటులో ఉన్న డెస్క్ ల వివరాలు ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న తీరును పరిశీలించారు, ఎక్కడా లేని విధంగా మధ్యాహ్న భోజనం తయారీ కోసం గ్యాస్ సిలిండర్ లు సమకూర్చడం జరిగిందని, విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం ప్రతీ రోజూ సిద్ధం చేయాలని సూచించారు. తరగతి గదుల్లో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులను ఆదేశించారు.

**తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి**

హన్మాజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పలు గణితం ప్రశ్నలు బోర్డు మీద రాసి సమాధానాలు రాయించి, వారి సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతీ ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగడానికి చదువే ముఖ్యమైన ఆయుధమని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రాంగణంలోని కంప్యూటర్ ల్యాబ్, స్టోర్ రూమ్, అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించారు. కంప్యూటర్ ల్యాబ్ లో అన్ని కంప్యూటర్ లు, గ్రంథాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీ ఖచ్చితంగా గ్యాస్ సిలిండర్ మీద చేయాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల లోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల నమోదు, హాజరు వివరాలపై ఆరా తీశారు. 1 వ తరగతి గది పక్కన కొంత ఎత్తులో గోడ నిర్మించి, రేకులతో పైకప్పు వేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడా కంటే ఎక్కువ ఉన్న డెస్క్ లను అవసరమైన వేరే ఇతర పాఠశాలలకు పంపించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలని సూచించారు.



# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**లక్ష్యం వైపు పయనించాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు**

**చేపట్టాల్సిన చర్యలపై**

**సమీక్షించిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల, జూలై - 23, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని.. లక్ష్యం వైపు పయనించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థల వద్ద డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు , యువతకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశామని తెలిపారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగండి


**తొలి ఏడాది విద్యార్థులకు**


**గీతం ఉప కులపతి ప్రొఫెసర్**

**ఎర్రోల్ డిసౌజా సూచన**

**పటాన్ చెరు, జూలై 23, (ప్రజాదర్బార్):**

విశ్వవిద్యాలయం కేవలం వినోదం కోసం కాదని, అంకితభావం, పరివర్తన కోసం నిర్దేశించిన ప్రదేశమని, ఇక్కడున్న అత్యుత్తమ వనరులన్నింటినీ సద్వినియోగం చేసుకుని పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగాలని తొలి ఏడాది విద్యార్థులకు గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా ఉద్బోధించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తొలి ఏడాది విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన వర్చువల్ గా ప్రారంభించారు. కొత్తగా చేరిన విద్యార్థులను విశ్వవిద్యాలయం యొక్క విద్యా వ్యవస్థ, పలు విభాగాలు, ప్రాంగణ జీవితం, విద్యార్థి క్లబ్ లు, కెరీర్ మార్గదర్శక సూచనలు, క్రీడా మౌలిక సదుపాయాలను పరిచయం చేయడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమం ఆగస్టు 1వ తేదీ వరకు కొనసాగనుంది. తన ప్రారంభోపన్యాసంలో, డాక్టర్ ఎర్రోల్ డిసౌజా తొలి ఏడాది విద్యార్థులను గీతం కుటుంబంలోని హృదయపూర్వకంగా స్వాగతించారు. వారంతా జ్ఞాన ఆధారిత సంస్థలో చేరడం సంతోషంగా ఉందని, గీతంలో తరగతి గది లోపల, వెలుపల జ్ఞానం యొక్క విస్తృత, సమగ్ర దృక్పథాన్ని అలవరుస్తామని చెప్పారు. వ్యక్తిత్వ నిర్మాణం, సదుద్దేశ భావాన్ని





పెంపొందించుకోవడం, పాఠ్యేతర కార్యకలాపాలలో విద్యావేత్తలను సమతుల్యం చేయడం యొక్క ప్రాముఖ్యతను వీసీ వివరించారు. ఇకిగై భావన నుంచి ప్రేరణ పొంది, విద్యార్థులు తగిన గుర్తింపును తెచ్చుకోవాలని, స్వీయ అవగాహనను పెంపొందించుకోవాలని, సమాజం పట్ల సేవా భావంతో మెలగాలన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును అర్థవంతంగా రూపొందించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ డిసౌజా సూచించారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు విశ్వవిద్యాలయ విద్యా నైపుణ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. దాదాపు 85 శాతం మంది అధ్యాపకులు పీహెచ్ డీ డిగ్రీలను కలిగి ఉన్నారన్నారు. పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం విశ్వవిద్యాలయ స్థాయిలో రూ.250 కోట్లు, ఒక్క హైదరాబాదు ప్రాంగణంలో రూ.30 కోట్లతో అత్యాధునిక ప్రయోగశాలలను నెలకొల్పినట్టు చెప్పారు. గీతం అనుసరిస్తున్న అంతర విభాగ విధానాన్ని వివరిస్తూ, విద్యార్థులు తమ క్రెడిట్లలో 20 శాతం ఓపెన్ ఎలక్టివ్ లుగా తీసుకోవచ్చన్నారు. అంతేగాక, మైనర్ స్పెషలైజేషన్లను కూడా ఏడాది నుంచి ప్రవేశపెడుతున్నట్టు డాక్టర్ డీ.ఎస్. రావు వెల్లడించారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. రామశాస్త్రి, వివిధ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, సినియర్ అధ్యాపకులను విద్యార్థులకు పరిచయం చేశారు. విద్యార్థులు చేపడుతున్న ప్రాజెక్టులలో దాదాపు 60 శాతం పరిశ్రమ ఆధారితమైనవి లేదా అంతర్-విభాగ స్వభావం కలిగి ఉండడం వల్ల, ఎక్కువ ప్రయోజనం కలుగుతోందని చెప్పారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పలు విద్యార్థి క్లబ్బులు ఉన్నాయని, సహ-పాఠ్య కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు. ఈ ఇండక్షన్ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ పి.త్రినాథరావు సమన్వయం చేశారు. కెరీర్ గైడెన్స్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి, గీతం పూర్వ విద్యార్థులు కొత్త బ్యాచ్ విద్యార్థులతో సంభాషించి, తగిన మార్గదర్శనం చేశారు. కెరీర్ ప్రణాళిక, వృద్ధిపై పలు అంతర్దృష్టులను పంచుకున్నారు.

## రాష్ట్రప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన
# బంద్ విజయవంతం..!
**ఎస్ఎఫ్ఐ మనకొండూరు మండల కార్యదర్శి సుధీర్..!**




**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి, ప్రతినిధి :**

విద్యా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్), వామపక్ష విద్యార్థి సంఘాలు కలిసి బుధవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా మనకొండూరు మండల కార్యదర్శి సుధీర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేదని, కనీసం విద్యాశాఖ మంత్రిని




కూడా నియమించలేని దౌర్భాగ్య పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలలు కట్టించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బంద్‌కు సహకరించిన పాఠశాలల యాజమాన్యాలకు, తల్లిదండ్రులకు, ప్రభుత్వ పాఠశాల సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోగులకు నాణ్యమైన
# వైద్యం అందించాలి
**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి(భువనగిరి) జూలై 23 (ప్రజాదర్బార్)**

ఆసుపత్రిలో డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో పల్లె దవాఖానని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరా అని పరిశీలించారు. ఎంఎల్ హెచ్పి అందుబాటులో లేకపోవడం తో ఎక్కడికి వెళ్లారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా సిబ్బంది అందుబాటులో ఉంటూ సమయానికి వైద్యం అందించాలని, సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రి కి రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలకి వేసే వాక్సిన్ ప్రక్రియ సరళి ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన చిన్న పిల్లల తల్లులని ఏ ఆసుపత్రి లో డెలివరీ జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నందున ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ సూచించారు. రెగ్యులర్ గా చిన్న పిల్లలకు వాక్సినేషన్ వేయిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని రుస్తాపురం గ్రామంలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి, స్కూల్ కి ఎంత మంది టీచర్స్ హాజరు అయ్యారని, అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. స్కూల్ లో చదువుకోవడానికి ఎంత మంది విద్యార్థులు వస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నదని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వంటగదిని పరిశీలించి, వంటకు ఉపయోగించే వంట సరకు నాణ్యతను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నార లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. పదవ తరగతి చదివే విద్యార్థులను బుక్స్ తీసి చదివించారు. ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధనలు కొనసాగించాలని కోరారు. ఇప్పటి నుండే ఫైనల్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలి అన్నారు. ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, మన జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అతిథి అధ్యాపక పోస్టులకు
# దరఖాస్తుల ఆహ్వానం

**హుజూర్నగర్ జూలై 23 ప్రజా దర్బార్**
హుజూర్నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ యస్ రామారావు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కామర్స్-1 మ్యాథమెటిక్స్-1 తెలుగు-1, కంప్యూటర్ సైన్స్-1 సబ్జెక్టులు బోధించేందుకు సంబంధిత సబ్జెక్టులో పీజీతో పాటు పీ.హెచ్.డీ, నెట్,సెట్ అదనపు అర్హతలతోపాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఓసి, బీసీ అభ్యర్థులకు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీలకు 50శాతం మార్కులు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీలతో జూలై 26తేదీ, శనివారం సాయంత్రం 4:30 లోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
# కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్



**ప్రజాదర్బార్, కరీంనగర్ :**
భారీ వర్షాల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లాలో 49.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో సహాయం కోసం 0878 2997247 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాట యిందని, మున్సిపల్ కార్పొరేషన్ సహాయం కోసం 9849906694 కు ఫోన్ చేయాలని తెలిపారు. వర్షాల వల్ల జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, పశువులు చనిపోవడం జరగలేదని, పంట నష్టం వాటిల్ల లేదని తెలిపారు. వర్షాల కారణంగా ఇండ్లు, రోడ్లు, వంతెనలు, కల్వర్టులు, ట్యాంకులకు ఎటువంటి నష్టమూ జరగలేదని తెలిపారు.

## నిరుపేదలకు అండగా
# తలసాని అనిల్ రెడ్డి



**కల్వకుర్తి ప్రజా దర్బార్ జూలై 23**
ఊర్కొండ మండలం రాంరెడ్డి పల్లి గ్రామ బావాజీ తండాకు చెందిన జర్పులావత్ తుల్జా కూతురు జర్పులావత్ మౌనిక మృతి చెందారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు శ్రీనివాసు యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు,జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి 5000 వేలరూపాయల ఆర్థిక సాయం మృతురాలి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో రవి నాయక్,లక్ష్మణ్, తిరుపతి, హనుమంత్, పీర్య, రమేష్, రవి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు
# నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత



**కల్వకుర్తి ప్రజా దర్బార్ జూలై 23**
ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందినమహమ్మద్ వలియోద్దీన్, గుజ్జుల ఇమామ్, బావాజీ తాండకు చెందిన జర్పులావత్ మౌనిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం మాజీ సర్పంచ్, ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుల ద్వారాఆయా గ్రామాలలో జరిగిన వేర్వేరుగా కార్యక్రమాలలో ఒక్కొక్క కుటుంబానికి 5000 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. రాచాలపల్లి లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మధురెడ్డి, పరమేష్, వెంకటేష్, వసీం, సాయికృష్ణ, గణేష్, హరీష్, రమేష్ బావాజీ తండాలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మణ్, తిరుపతి,రమేష్, హనుమంతు, పాండు, రవి,శంకర్, రాజు పాల్గొన్నారు.

# మీరియం చిల్డ్రన్స్ హోమ్ ఆకస్మిక తనిఖీ



**వేములపల్లి జూలై 23 (ప్రజా దర్బార్)**
వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులో గల మీరియం చిల్డ్రన్స్ హొమ్ ను బుధవారం సిడిపిఓ చంద్రకళ అకస్మిక తనిఖీ చేశారు. కిచెన్ ఏరియాను రూమ్స్ అన్ని చెక్ చేశారు. అనంతరం పిల్లలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు తగు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపియు లీగల్ ఆఫీసర్ వెంకన్న, రమణి, సూపర్వైజర్ రజిని, హొమ్ మేనేజర్ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# "మహాలక్ష్మి పథకం" సంబరాలు

### 200 కోట్లకు చేరిన ఉచిత ప్రయాణాలు
### బస్సు డిపో, బస్టాండ్ అభివృద్ధి
### మంత్రి సీతక్క



**ములుగు,జులై 23(ప్రజాదర్బార్):**
మహాలక్ష్మి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసుకున్న సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సంబరాల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. చారిత్రక ప్రదేశాలు, పర్యాటక ప్రాంతం అయిన ములుగు జిల్లాకు అనేక మంది టూరిస్టులు, ప్రజలు రావడానికి వీలుగా జిల్లాకు బస్సుల సంఖ్య పెంచాలని ఆర్టీసీ ఆర్ఎం ను కోరారు. ఎటునాగారంలో బస్సు డిపో ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఆధునికీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు ప్రభుత్వం కల్పించిన రవాణా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మహిళలకు స్వీట్లు పంచి గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రీజినల్ మేనేజర్ డి. విజయ భాను, డి.ఎం. ఎం. రవిచంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వరంగల్‌లో భారీ గంజాయి పట్టివేత

### ఒడిశా దంపతుల అరెస్ట్, 18 కేజీల డ్రగ్స్ స్వాధీనం
### కూలీ పనులతో జీవనం గడవక డ్రగ్స్ దందాకు పాల్పడిన వైనం



**వరంగల్ క్రైమ్, జూలై 23(ప్రజాధర్బార్):**
వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం ఇంతజార్‌గంజ్ పోలీసులు జరిపిన పెట్రోలింగ్‌లో భారీ గంజాయి పట్టివేత జరిగింది. అనుమానాస్పదంగా కనిపించిన ఒక ఒడిశా దంపతులను తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి ఏకంగా 18 కిలోల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో సుమారు ?9 లక్షలు ఉంటుందని అంచనా. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశాలోని గజపతి జిల్లా, కట్టంగుమా గ్రామానికి చెందిన జులియం బెహరా (60), జులియం కుమారి బెహరా (55) అనే భార్యాభర్తలు రవి టిఫిన్ సెంటర్ ఎదుట నాలుగు పెద్ద బ్యాగులతో అనుమానాస్పదంగా సంచ రిస్తుండగా పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయబోగా పారిపోవడానికి ప్రయత్నించిన వీరిని పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. కూలి పనులతో జీవనం గడవక, సులభంగా డబ్బు సంపాదించేందుకు గంజాయి వ్యాపారం ఎంచుకున్నామని, ఒడిశాలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద ఈ గంజాయిని కొనుగోలు చేసి, సోలాపూర్‌లో కిలో ?50,000 చొప్పున విక్రయించేందుకు తరలిస్తున్నట్లు నిందితులు విచారణలో ఒప్పుకున్నారు. సోలాపూర్‌కు వెళ్లేందుకు టికెట్ లేకుండా రైలులో ప్రయాణిస్తుండగా, వరంగల్ రైల్వే స్టేషన్‌లో టీటీ తనిఖీకి వస్తున్నాడని భయపడి రైలు దిగిపోయినట్లు, మరో రైలు కోసం ఎదురుచూస్తూ టిఫిన్ చేయడానికి బయటికి వచ్చినట్లు వివరించారు. నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని వరంగల్ జిల్లా కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ గంజాయి దందాను ఛేదించడంలో ఇంతజార్‌గంజ్ సీఐ సుకుర్, ఎస్సైలు నీలోజు వెంకటేశ్వర్లు, తేజ, ఏఎస్ఐ భిక్షపతి, ఇతర పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

# మహిళల శక్తీకరణే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి వివేక్
### ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో రూ.17.21 కోట్లు రుణాల పంపిణీ




**మందమర్రి, జూలై 23 (ప్రజా దర్బార్):**
మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం మందమర్రి మండలం అందుగులపేటలోని సాయిమిత్ర గార్డెన్స్ లో జరిగిన ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 17.21 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులు మహిళ సంఘాలకు, అలాగే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన మంత్రి వివేక్, మహిళ సంఘాలకు క్యాంటీన్లు, ఎలక్ట్రిక్ బస్సులు, పెట్రోల్ బంకులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంతో పాటు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరుగుతోందన్నారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ కు సమాన వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సింగరేణిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచే విషయమై సిఎండి తో చర్చిస్తామని వెల్లడించారు. ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, ఇతర అధికారులు, మహిళలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రాళ్ళ వాగును పరిశీలించిన కలెక్టర్

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి
### కలెక్టర్ దివాకర టి ఎస్.



**వెంకటాపురం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 23(ప్రజాదర్బార్):**
జిల్లాలో వర్షాల భారీగా కురుస్తున్న కారణంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. రాళ్ళ వాగు ను పరిశీలించారు. వెంకటాపురం మండల యాకన్న గూడెం రాళ్ళ వాగు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు మరమ్మతులకు గురైన వంతెనను కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ కురిసిన అధిక వర్షాలతో రాళ్ల వాగు సమీపంలో తాత్కాలికంగా నిర్మించిన రహదారి వరద నీటి ప్రవాహంతో కొట్టుకుపోయిందని, ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిందని తెలిపారు. వచ్చే మూడు రోజులలో అధిక వర్షాలు పడే అవకాశం ఉందని ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాగులు, వంకలు, చెరువులు, గోదావరి ఉగ్ర రూపం దాల్చి ప్రవహించే అవకాశం ఉందని వరద నీరు చేరి రోడ్లపై వచ్చినప్పుడు ప్రజలు, వాహన దారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని,గోదావరి ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజల సౌకర్యార్థం పునరావస కేంద్రం ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారుల ను ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉన్నవారు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఏటూరు నాగారం నందు బోటురెస్క్యూ టీమ్ సిద్ధంగా అందుబాటులో ఉందని,గర్భిణి స్త్రీలు స్థానిక ఆసుపత్రి తరలించాలనీ అన్నారు.
జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని,జిల్లా మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవ రావు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన
# మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**ప్రజాదర్బార్,జమ్మికుంట :**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, పిట్టలవాడ, క్రిష్ణ కాలనీ, అంబేద్కర్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ లోతట్టు ప్రాంతాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ సిడిఎంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే, జూన్ నెలలో డ్రైన్ లోని షిల్ట్ ను ముందుగానే తొలగించడం జరిగిందన్నారు. రానున్న మూడు రోజులు వర్షాలు అధికంగా ఉన్నందున మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ సిబ్బందిని మూడు టీంలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. అత్యవసరమైన సమయంలో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈ ఈ శ్రీ కాంత్, మున్సి పల్ జవాన్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో
# ఏఈవోలు ఏం పని చెయ్యరా

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్



**మహాదేవపూర్ ప్రజాదర్బార్.జూలై 23,**
మహాదేవపూర్ మండల కేంద్రంలోని అగ్రికల్చర్ ఆఫీసులో చేయాల్సిన ఆన్లైన్ పనులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పాసుబుక్కులు ఆన్లైన్లోకి మీ సేవలో అప్పజెప్పి కమిషన్లు దొబ్బుతున్నరనీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ అన్నారు .ఏఈవోలు తమకేం సంబంధం లేనట్టుగా అంత ఆన్లైన్ సెంటర్లో ఆన్లైన్ చేసుకోవాలని రైతులకు సంబంధించిన ఫార్మర్ రిజిస్ట్రేషన్స్ తదితర సేవలను గాలికి వదిలేస్తూ దర్జాగా ఉంటున్నారు ఈ మండలంలో ఉన్నటువంటి ఏవో తమకేం తెలవదు అన్నట్టు కనీస పర్యవేక్షణ చేయాల్సిన ఏవో చూస్తూ ఉండడం రైతులని ఇబ్బంది పెట్టాలనే అన్నట్టుగా ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మండిపడ్డారు .ఫార్మర్ రిజిస్ట్రేషన్లకు రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వైనం చేసే పని మీసేవ ఆన్లైన్లోకి అప్పజెప్పి జీతాలు తీసుకుంటున్న ఏఈవోలు ఉన్నారు అంటే ఉన్నారా అనే సందడే గాని ఎలాంటి పని చేయడం లేదు ఈ ప్రాంత రైతులు మీ సేవలో డబ్బులు పెట్టి చేయించుకుంటూ ఉన్నారు

## విద్యాసంస్థల బంద్
# విజయవంతం

### వికారాబాద్ జిల్లాలో అన్ని విద్యాసంస్థల బంద్



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జులై23(ప్రజాదర్బార్):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్ లో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బంద్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ , జిల్లా ఉపాధ్యక్షుడు తేజ లు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,2020 నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల లో భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ బంద్ కు సహకరించిన ప్రైవేట్, గవర్నమెంట్ పాఠశాఖ లు ,కళాశాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు రెహాన్ సిద్దు , నరేష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మండల కేంద్రంలో
# విద్యాసంస్థల బంద్ విజయవంతం

### ఎస్ఎఫ్ఐ మాడుగుల మండల కార్యదర్శి కురిమిద్ద శివ




**మాడుగుల జూలై 23 (ప్రజా దర్బార్)**
వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బందు పిలుపుమేరకు మాడుగుల మండలంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కురిమిద్ద శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయలు, హెడ్మాస్టర్, ఎంఈఓ డీఈవో పోస్టులను భర్తీ చేయడంతో పాటు పెండింగ్ మెష్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేసి నూతన విద్యా విధానాన్ని రద్దు చేయ్యాలని అన్నారు.
ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బడక శివ కుమార్, రోహిత్, కిరణ్, వెంకన్న, వంశీ, భాష, సత్యం తదితర నాయకులతో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com